నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

03 బుధవారం, ఏప్రిల్ 2024 పేజీలు: 08


## సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం

### పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి ఆనంద్ నాయక్



కడప,మేజర్‌న్యూస్:మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని డిఆర్డీఏ మీటింగ్ హాల్ నందు పోస్టల్ బ్యాలెట్ పై డిఆర్డీఏ పిడి/ పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి ఆనంద్ నాయక్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనరల్ ఎలక్షన్స్, 2024 లో భాగంగా వైఎస్ఆర్ కడప జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ప్రాసెస్ లో భాగంగా, పోలింగ్ రోజున 33 అత్యవసర విభాగాల /శాఖలలో, అత్యవసర విధులలో పాల్గొను సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఎసెన్సియల్ సర్వీసెస్ కేటగిరీ క్రింద పోస్టల్ బ్యాలెట్ సదుపాయము ఏర్పాటు చేయుటకు ఆయా శాఖల విభాగాధిపతులచే నియమించబడిన నోడల్ అధికారులతో జిల్లా పోస్టల్ బాలట్ నోడల్ అధికారి పథక సంచాలకులు, డిఆర్‌డిఎ వారు సమావేశం నిర్వహించి, డిపార్ట్మెంట్స్ సిబ్బందికి పోస్టల్ బాలట్ సదుపాయము గురించి క్షుణ్ణంగా వివరించడం జరిగింది. అత్యవసర సర్వీసుల శాఖల నోడల్ అధికారులు వ్యక్తపరిచిన సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. మరియు అందరినీ సకాలంలో పోస్టల్ అవసరమైన సిబ్బంది వివరాలను నిర్దేశిత ప్రోఫార్మలో ఏప్రిల్10 వ తేదీ లోపల సమర్పించవలసినదిగా తెలుపడమైనది. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ ఏపీవో ప్రసాద్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




### రెవిన్యూ అధికారుల తప్పిదాలే ప్రధాన కారణం

### రచ్చకెక్కిన తర్వాతే పోలీసుల రంగ ప్రవేశం

బద్వేలు, మేజర్‌న్యూస్:నియోజకవర్గ కేంద్రమైన బద్వేలు పట్టణంలో భూక బ్జాలు నకిలీ పట్టాల తయారీ పాత తేదీలతో ఫోర్జరీ డాక్యుమెంట్ల తయారీ వంటి అంశాలు లాభసాటి వ్యాపారంగా మారింది స్థానికంగా మరే ఇతర ఉపా ధి అవకాశాలు లేకపోవడంతో మాట చతురత కండబలం రాజకీయ నేతల సహకారం కలిగిన ప్రతిఒక్కరూ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో తమ అదృష్టాన్ని పరీక్షించుకునెందుకు ప్రయత్నించే నేప థ్యంలో కబ్జాల సంస్కృతి కోణాన్ని సంతరించుకుంటుంది.ఒకప్పుడు పట్టణ శివారు ప్రాంతాలుగా ఉన్న నివాసస్థలా లు లక్షలు సంపాదించి పెట్టే ఆదాయ వనరులుగా మారడంతో స్థానికేతరులు సైతం కబ్జా వ్యాపారంలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడం వల్ల ఆక్రమణల పర్వం మూడు పూలు ఆరు కాయలుగా విస్తరించి బద్వేలు పటణం లో నాలుగు ప్రధాన రహదారులలో పోరుమామిళ్ల రోడ్డు వైపు నాగుల చేరు వుకట్ట నువ్వునా పంట పొలాలు ఉండడంతో కబ్జాదారులకు అవకాశం లభించలేదు బద్వేలు పట్టణములోని రాజు గారి వీధి బ్రాహ్మణ వీధి మార్కెట్ వీధి తదితర ప్రాంతాలలో ఎన్నో ఏళ్లుగా స్థిర నివాసంతో ఉన్న స్థానికులు ఉండడం వలన ఈప్రాంతంలో చెప్పుకోదగిన పట్టణ అభివృద్ధి జరగలేదని చెప్పుకోవచ్చు

మిగతా 2 లో

## కూటమి కుతంత్రాలను

# తిప్పికొట్టండి

- నిరుపేదల వ్యతిరేకులు,పెత్తందారులను ఓడించండి
- ఎన్నికల్లో డబుల్ సెంచరీ సీట్లను కైవసం చేసుకుందాం
- సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైయస్సార్సీపీని గెలిపించండి
- అన్నమయ్య జిల్లాలో వైకాపా అభ్యర్థులకు పట్టం కట్టండి
- మదనపల్లి మేమంతా సిద్ధం సభలో సీఎం జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలు

5 లో






## కార్యకర్తల ఆత్మ గౌరవమే ముఖ్యం

● ప్రాణం పోయిన రైల్వే కోడూరు వదిలేది లేదు ● తెలుగుదేశం మా రక్తంలోనే ఉంది ● కార్యకర్తల అభీష్టం మేరకే నా ప్రయాణం ● ఆత్మీయ సమావేశంలో కన్నీరు పెట్టుకున్న పంతగాని ● డబ్బు లేకపోవడంతోనే టికెట్ రాలేదని ఆవేదన ● ఐదేళ్ల కష్టం కంటే ప్రస్తుత పరిస్థితులు బాధిస్తున్నాయి ● టిడిపి రాష్ట్ర సాంస్కృతిక అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: కార్యకర్తల ఆత్మగౌరవమే తనకు ముఖ్యమని, కార్యకర్తల అభీష్టం మేరకే తన ప్రయాణం ఉంటుందని టిడిపి సాంస్కృత విభాగం రాష్ట్ర అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ తెలియ జేశారు. మంగళవారం రైల్వే కోడూరు లోని తన కార్యాలయంలో పెద్ద ఎత్తున హాజరైన టిడిపి నాయకులు అనుచరుల తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు కార్యకర్తలు నరసింహ ప్రసాద్ కు కాకుండా వేరే వ్యక్తులకు రైల్వే కోడూరు టికెట్ కేటాయించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ, టికెట్ కేటాయింపు పై పునరాలచిన చేయాలని , గత ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వంలో టిడిపి కార్యకర్తలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, మరి వలస నాయకుల మాటలు విని కష్టపడ్డ నాయకులకు, కార్యకర్తలకు అన్యాయం చేస్తూ పార్టీకి ఇబ్బందులు తప్పవని, అన్ని సర్వేల లోనూ గెలుపు అవకాశాలు ఉన్న నరసింహ

మిగతా 2 లో



## నాన్న ఆశయం కోసం కాంగ్రెస్ లో చేరా

● నాన్న ఆశయం కోసం కాంగ్రెస్ లో చేరా ● సాక్షి ఛానెల్ తప్పుడు ప్రచారం చేస్తోంది ● వివేకాను హత్య చేసిన వారికే ఎంపి సీటు ఇచ్చారు ● వైకాపా ప్రభుత్వం రక్తంలో మునిగింది ● నన్ను ఎంపీగా చుడాలన్నది వివేక ఆఖరి కోరిక ● కడప ఎంపీగా పోటీ చేస్తున్న ● రాష్ట్రాభివృద్ధికి జగన్, బాబు ఏనాడూ పని చేయలేదు ● పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ● నా బిడ్డ షర్మిలను ఆశీర్వదించండి : వైఎస్ విజయమ్మ



2 లో

# కార్యకర్తల ఆత్మ గౌరవమే ముఖ్యం

మొదటి పేజీ తరువాయి

ప్రసాదు ను కాదని, జనసేనకు కేటాయిం చడమే పెద్ద తప్పు అయితే, అసలు టిడిపి కేడర్ ను పట్టించు కోకుండా, ఏకపక్షంగా వ్యవహరిస్తే కార్యకర్తలు కూడా అదేవిధంగా వ్యవ హరించవలసి వస్తుందని, కార్యకర్తలలో మంచి ఆదరణ ఉన్న నాయకులకు టికెట్లు ఇస్తే విజయం సాధించ గలుగుతారని, అలా కాకుండా డబ్బుతోనే రాజకీయాలు చేయాలనుకుంటే టిడిపి కార్యకర్తలను కొనలేరని టిడిపి నాయకులు కార్యకర్తలు తెలియజేశారు.

## ప్రస్తుత పరిస్థితులు చాలా బాధ కలిగిస్తున్నాయి- పంతగాని

ప్రస్తుతం రైల్వే కోడూరు నియోజకవర్గంలో జరుగుతున్న పరిస్థితులను చూస్తుంటే ఐదేళ్లలో తాము వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో పడ్డ బాధల కంటే అధిక బాధ కలుగు తుందని, రాబోయే ఎన్నికల్లో ఎలాగైనా అధికారి పార్టీని రైల్వే కోడూరులో ఓడించేలా కష్టపడి అనేక సంవత్సరాలుగా పనిచేసి పార్టీని బలోపేతం చేస్తామని, అయితే ప్రస్తుతం నాయకులు మధ్య సమన్వయం లేక పోవడం, టిడిపికే కాకుండా జనసేనకి టికెట్ కేటాయించడంతో రైల్వే కోడూరులో టిడిపి నాయకులు కార్యకర్తలు పెట్టుకున్న ఆశలు గల్లం తయ్యా యని, పొత్తు ధర్మంలో భాగంగా జనసేనకు కేటాయించిన అధిష్టానం ఆదేశాలను ఆమోదించామని, అయితే టిడిపి నాయకులే జనసేన లో చేరి పోటీ చేయాలనుకోవడం చూస్తుంటే మరి ఒక టిడిపి కార్యకర్తగా ఇన్నేళ్లు కష్టపడిన తన పరిస్థితి పార్టీకి గుర్తు రాలేదా అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన టార్గెట్ అంతా వైసిపి ప్రభుత్వాన్ని గద్దించడమేనని, వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాలు, కార్యకర్తల గౌరవమే తనకు ముఖ్యమని, అందుకే కార్యకర్తలు ఏది చెబితే అది పాటించేందుకు తాను సిద్ధమని, ఒక టిడిపి కార్యకర్తగా, చంద్రబాబు అనుచరుడుగా కార్యకర్తల శ్రేయస్సు కోసమే పని చేస్తామని ఆయన తెలియజేశారు.

## రైల్వేకోడూరులో సమన్వయం ఎక్కడ?

పొత్తులో భాగంగా రైల్వే కోడూరులో టిడిపి జనసేన బిజెపిలు కలిసి పోటీ చేస్తున్నాయని, టికెట్ టిడిపికి కాకుండా జనసేనకి ఇవ్వడంపై కొంత అభ్యంతరం ఉన్న పార్టీ ఆదేశాలను పాటిస్తామని, అయితే అందరిని సమన్వయపరచుకొని గ్రామస్థాయిలో పార్టీకి పట్టుకొమ్మలైన కార్యకర్తలకు సముచిత గౌరవం ఇస్తూ ఎన్నికలకు సిద్ధం చేయాల్సిన నాయకులు రైల్వే కోడూరులో అన్ని పార్టీల వారిని సమన్వయ పరచడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని, తాము కరడు కట్టిన టిడిపి కార్యకర్తలమని, ఎల్లప్పుడు టిడిపి విజయం కోసమే కృషి చేస్తామని, కానీ ప్రస్తుత పరిస్థితులు తమను తీవ్రంగా బాధిస్తున్నాయని, ఎవరికి వారు టికెట్ మా వారి కంటే మా వారి కంటే ప్రయత్నాలు సాగిస్తున్నారు గాని, వైసీపీని ఓడించేందుకు మాత్రం ఎటువంటి ప్రయత్నాలు చేయకపోవడం చూస్తుంటే, ఇన్ని సంవత్సరాలు అనేక కేసులు ఎదుర్కొన్న టిడిపి కార్యకర్తలకు తాము ఏమని సమాధానం ఇవ్వాలని, ఉమ్మడి అభ్యర్థి ఎవరైనా చంద్రబాబు ఆదేశాలు, అనుగుణంగానే ఆశయాలను అనుగుణంగానే తాము ముందుకెళ్తామని, అలాకాకుండా కార్యకర్తలు నిర్లక్ష్యం చేస్తే మాత్రం తగిన మూల్యం తప్పదని ఆయన తెలియజేశారు.

## డబ్బు లేకపోవడమే తనకు మైనస్

నియోజవర్గంలో తనకు కార్యకర్తలు అండదండలు, ప్రజల ఆశీర్వాదం ఉన్న ఎన్నికల్లో భారీగా ఖర్చు పెట్టే స్తోమత లేకపోవడమే మైనస్ గా మారిందని, డబ్బుంటేనే సీట్ వస్తాదని తెలియక ఇన్ని రోజులు డబ్బు సంపాదన కోసం కాకుండా కార్యకర్తలు, పార్టీ బలోపేతం కోసం పనిచేశానని, ప్రస్తుతం ఆ విషయం తనకు తెలిసి వచ్చిన పరిస్థితులు తన చేతిలో లేవని, మరి కార్య కర్తలకు భరోసా ఇచ్చేందుకు తాను ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నామని, ప్రాణం పోయే వరకు రైల్వే కోడూరు ను వదిలేది లేదని, అధికార పార్టీని ఓడించడమే తమ లక్ష్యమని, ఆ లక్ష్యాన్ని అందుకునేందుకు ఎల్లప్పుడూ కష్టపడు తూనే ఉంటానని, మరి కష్టపడే నాయకులను కార్యకర్తలను నియోజక వర్గంలోని మిగిలిన నాయకులు సమన్వయంతో కలిసి ముందుకు సాగుతారో లేదో తెలియదని, తాను మాత్రం టిడిపి కార్యకర్తగా కార్యకర్త లకు ఎల్లప్పుడు అండగా ఉంటానని, ఒకవేళ తమ గౌరవానికి, కార్యకర్తల గౌరవానికి ఎటు వంటి ఆపద ఉన్న ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేసే ప్రసక్తే లేదని, కార్యకర్తల కష్టంతో పుట్టిన టిడిపి పార్టీలో గౌరవం కోసం ప్రాణాలు ఇచ్చే కార్యకర్తలు ఉన్నారని, ఎన్ని కష్టాలు వచ్చిన నష్టాలు వచ్చిన ఇప్పటికీ పార్టీని నమ్ముకుని బ్రతుకుతున్న వారు ఉన్నారని, వారందరినీ దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్తానని ఆయన తెలియజేశారు. డబ్బే ప్రధానమైతే ఐదేళ్లు అవమానాలు పడవలసిన అవసరం లేకుండా చివరి నిమిషంలో తాను కూడా వచ్చేవాడినని, కానీ టిడిపి పార్టీలోనూ, చంద్రబాబు నాయకత్వంలోనూ సామాన్య కార్యకర్తే ప్రధాన బలమని, ఆ బలం ముందు ఏ బలం నిలబడదని, ఆ బలాన్ని కాపాడుకునే బాధ్యత చంద్రబాబు సైనికుడిగా పంతగాని తీసుకుంటున్నాడని ఆయన తెలియజేశారు. చివరిగా కార్యకర్తలు నరసింహ ప్రసాద్ టికెట్ రాకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తూ ఆయన అడుగుజాడల్లోనే నడుస్తామని తెలియజేశారు.

# నాన్న ఆశయం కోసం కాంగ్రెస్ లో చేరా

మొదటి పేజీ తరువాయి

వేంపల్లె, మేజర్‌న్యూస్:విభజనంతరం రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏనాడూ పట్టించుకోలేదని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. మంగళవారం తల్లి వైఎస్ విజయమ్మ, కుమార్తె అంజలి, కాంగ్రెస్ రాష్ట్ర అగ్రనేతలు రఘువీరారెడ్డి, డాక్టర్ తులసిరెడ్డి, జేడీ శీలం, గిడుగు రుద్రరాజు, ఎమ్మెల్యే ఆర్థర్ తదితర నేతలతో కలిసి ఆమె ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్దకు చేరుకుని దివంగత వైఎస్ఆర్ సమాధికి ఘనంగా నివాళు లర్పించారు. పాస్టర్ నరేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పార్థనలు చేసి దివంగత నేత ఆశీస్సులు పొందారు. కొద్దిసేపు మౌనం పాటించి వైఎస్ఆర్ ను స్మరించు కున్నారు. అలాగే 5 ఎంపి, 114 ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాను సమాది వద్ద ఉంచి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలు, పుష్పాలు చల్లి నమస్కరించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివంగత మహానేత డా.వైఎస్ఆర్ బిడ్డ కడప ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబడుతున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం అంత సులువైంది కాదని, నా కుటుంబాన్ని చీలుస్తుందన్నారు. ఈ నిర్ణయం ద్వారా వైఎస్ఆర్ అభిమానులను గందరగోళంలో పడేలా చేస్తుందన్నారు. అయినా తప్పని పరిస్థితుల్లో తీసుకున్న నిర్ణయమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన అన్న అని, తన రక్తమని, అన్న అంటే ద్వేషం లేదన్నారు. గత ఎన్నికల్లో తనను చెల్లి కాదు బిడ్డ అన్నారని చెప్పారు. ముఖ్యమంత్రి అయ్యాక పూర్తిగా మారిపోయాడని, నా అనుకున్న వారిని నాశనం చేశారన్నారు. అలాగే మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య చేసిన వారికే సిఎం జగన్ ఎంపి సీటు ఇచ్చారన్నారు. ఇది చూసి తట్టుకోలేక పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. హత్యకు సంబంధించి సాక్ష్యాలు ఉన్నప్పటికీ చర్యలు లేవన్నారు. హత్య చేసిన వారు, చేయించిన వారు తప్పించుకుని తిరుగుతున్నారని తెలిపారు. వైకాపా ప్రభుత్వం పూర్తిగా రక్తంలో మునిగిందన్నారు. సాక్షి ఛానెల్ తప్పుడు ప్రచారం చేస్తోందని, వైఎస్ వివేకా హత్యను రాజకీయం కోసం వాడుకున్నారని, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని సిఎం జగన్ వెనకేసుకుని వస్తున్నట్లు ఆరోపించారు. హత్య చేసిన వారికి సీటు ఇస్తే ప్రజలు హర్షించరని, ఇది తెలిసి కూడా ఎంపీ టికెట్ ఇచ్చారన్నారు. వైఎస్ఆర్, వివేకా రామలక్ష్మణుడిలా



ఉండేవారన్నారు. తనను ఎంపిగా చుడాలన్నదే వైఎస్ వివేకా ఆఖరి కోరిక అన్నారు. వైఎస్ వివేకా తనను ఎంపిగా ఎందుకు ఉండమని అడిగారో అప్పుడు అర్థం కాలేదని, అయితే ఇవాళ అర్థమవుతోందన్నారు. సునీత న్యాయం కోసం ఎక్కని మెట్టు లేదని, గడప గడపకు తీరుగుతుందన్నారు. ఒక హంతకుడు పార్లమెంటు మెట్టు ఎక్కకూడదని తను ఎంపిగా పోటి చేయాలన్న నిర్ణయం తీసుకున్నామన్నారు. రాజన్న రాజ్యం తేస్తానని చెప్పి సిఎం జగన్ రాక్షస రాజ్యం తెచ్చాడని, ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా తయారు చేశారని సిఎం జగన్ పై మండిపడ్డారు. దేశానికి కాంగ్రెస్ పార్టీ మంచిదని నమ్మిన వ్యక్తి దివంగత వైఎస్ఆర్ అని, ఆయన బ్రతికుంటే రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేదన్నారు. నాన్న ఆశయం కోసం కాంగ్రెస్ పార్టీలోకి చేరడమైందని, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అందరం సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రత్యేక హెూదా, పోలవరం, కడప స్టీల్ ఫ్యాక్టరీతో పాటు విభజన హామీలు అమలై ఉండింటే రాష్ట్రం బాగుండేదన్నారు. ఇవాళ రాష్ట్రం దీన స్థితిలో ఉందని, అందుకు కారణం చంద్రబాబు, జగనేనని అన్నారు. విభజన హామీలు నెరవేరాలన్న, రాష్ట్రం అభివృద్ధి సాధించాలన్న కాంగ్రెస్ అధికారంలోకి రావాలని వైఎస్ షర్మిల కోరారు. అలాగే తన బిడ్డ వైఎస్ షర్మిల కాంగ్రెస్ కడప ఎంపీగా పోటీ చేయనున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు ఆశీర్వదించాలని తల్లి వైఎస్ విజయమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జీ.శ్రీరాములు, కాంగ్రెస్ నేతలు ధృవకుమార్ రెడ్డి, వేలూరు శ్రీనివాసరెడ్డి,

# ఖరీదైన స్థలాలపైనే కబ్జాదారుల కన్ను...!

మొదటి పేజీ తరువాయి



ఈఒక్క రోడ్డు మినహాయిస్తే స్థానికంగా ఉన్న నెల్లూరు రోడ్డు మైదుకూరు రోడ్డు సిద్ధవటం రోడ్డులలో అత్యధిక సంఖ్యల స్థానికేతరులు వచ్చి స్థిరనివాసం ఏర్పరచుకోవడంవల్ల ఇంటి స్థలాల ధరలకు రెక్కలు వచ్చాయి మొదటి దశలో సోమేశిల ముప్పువాసులు అంతా నెల్లూరు రోడ్డు సిద్ధవటం రోడ్డులలో ఇండ్లు నిర్మించుకొని స్థిరపడం వల్ల ఆప్రాంతాలలో ఇంటి స్థలాల ధరలు వేగంగా పె రిగాయి దీనికి తోడు ముంపు ప్రాంతవాసులు అధిక సంఖ్యలో ఇళ్ల స్థలాలు కొనుక్కోవడంవల్ల రియల్ ఎస్టేట్ భూమ్‌రెక్కలు విప్పింది ప్రస్తుతం నెల్లూరు రోడ్డులోని శ్రీనివాసపురంవరకు బద్వేలు పట్టణం విస్తరించగా సిద్ధవటం రోడ్ లో బయనపల్లె వరకు మైదుకూరు రోడ్డు చెన్నంపల్లె వరకు బద్వేలు పట్టణంలో అంతర్భాగం అయ్యాయి ఈపరిస్థితితే బద్వేలు మున్సిపాలిటీ ఏర్పాటుకు అధికార ముద్ర వేసింది. ఈనేపథ్యంలో ఒకప్పుడు నివాస స్థలాలను అమ్మి పదో పరకో సంపాదించుకునే దళారులు చిన్నచితక లాభాలతో తృప్తి చెందక భూ కబ్జాలకు ప్రత్యక్షంగానో పరోక్షంగానో తోడ్పాటు అందించడం అగ్నికి ఆజ్యం పోసినట్లు అయ్యింది ప్రధానంగా మహమ్మద్ కాలనీ బాబా గుడి దారిలోని ఎన్జీవో స్థలాలు కబ్జాదారులకు ప్రధాన కేంద్రాలుగా మారాయి రోడ్డులోని రిక్షాకాలనీ చావుసేన్ ప్లాట్లలలో కబ్జా చేసుకుంటే చాలు జీవితం స్థిరపడిపోతుందని ఎంతకైనా తెగించేందుకు కబ్జాదారులు కొత్త ఎత్తులు వేస్తున్నారు.

## రెవిన్యూ అధికారులు ఏం చేస్తున్నారంటే...!

స్థలంపై ఇద్దరు వ్యక్తులు తమ స్థలంపై తమ హక్కులను తెలియజేయమని రెవిన్యూ అధికారులను కోరితే ముందుగా వారు అడిగేది ఆస్థలం ఎంత ఖరీదు అవుతుంది అనే అంశం సమస్యనుసాగదిస్తూ క్షేత్రస్థాయి ఉద్యోగులైన వీఆర్వోల ద్వారా సేకరించి ఎవరు ఎక్కువ మొత్తంలంచమిస్తే వారికే యాజమాన్య హక్కులను కట్టబెట్టి ఇరువర్గాలు కొట్టుకుంటే చూస్తు న్నారు కాస్త క్రిమినల్ చర్యలకు దారితీసి పోలీస్ స్టేషన్ కు చేరితే ఇరు వర్గాల జేబులకు చిల్లులు పడ్డంకాయం రాజకీయ అధికారం రెవిన్యూ పోలీసు అండదండలు కండకబలం కలిగిన ఆక్రమణదారులు తిమ్మిని బమ్మిని చేసి అసలైన హక్కుదారుని అవతలికి నెట్టివేసి దర్జాగా కబ్జా చేస్తున్నారు రెవెన్యూ అధికారులను సంప్రదిస్తే డికెటి పట్టాలను అమ్మడం కొనడం అసైన్మెంట్ చట్టానికి విరుద్ధమంటూ నిబంధనలు వల్లేస్తూ న్నారు. ఆశ్చర్యం ఏమిటంటే అసైన్మెంట్ చట్టం స్పష్టంగా చెబుతున్నప్పటికీ లక్ష లో కొనసాగుతున్న అసైన్మెంట్ భూములవ్యాపారంపై ఇంతవరకు పదుల సంఖ్యలో సైతం కేసులు నమోదు కాకపోవడం రెవెన్యూ లీలలకు చక్కని ఉదాహరణ కొన్ని సందర్భాలలో మరో అడుగు ముందుకు వేసి తెలిసో తెలియకో డికెటి కొన్నటు వంటి హక్కుదారులను బెదిరింపులకు గురిచేయడమే కాకుండా వ్యక్తిగత విచారణ పేరుతో ఆధార్ కార్డుకు అనుసంధాన్నించబడ్డ పూర్వపు ఆస్తులను తెరపైకి తెచ్చి అసైన్మెంట్ భూమి కొనుగోలు చేసే హక్కులేదని శాసిస్తుండ డంతో లక్షలు పోసి కొనుగోలు చేసిన వారు దిక్కుతోచని స్థితిలో పడు తున్నారు. కబ్జాదారులకు సైతం వెలుసుబాటు కల్పిస్త తమదైన భూస్వామ్య విధానాలను రెవెన్యూశాఖ అమలుపరుస్తుండడం విడ్డూరంగా ఉంది కబ్జాదారుడికి బాసటగా నిలిచేక్రమంలో భాగంగా రాజకీయ ప్రమేయాలకు ఇక ప్రలోభాలకు పెద్దపీట వేస్తున్నారనేది బహిరంగసత్యం కోట్లాది రూపాయల డి.పట్టాలను పట్టణం మూడు వైపులు కలిగివున్న బద్వేలుకు కబ్జాదారుల ముప్పు తొలగించేందుకు జిల్లా అధికారలు సమగ్రమైన విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేకూర్చాలని మోసపోయిన బాధితులు వేడుకుంటున్నారు. దిశగా చర్యలు తీసుకోక పోతే నేడు సివిల్ వివాదంగా కనిపిస్తున్న భూసమస్య క్రిమినల్ వివాదాలుగా పరస్పర దాడులకు సైతం దారి తీసే దిశగా పయనిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## ఆటో ఢీకొని వృద్ధునికి తీవ్ర గాయాలు



మదనపల్లి, మేజర్‌న్యూస్ : ఆటో ఢీకొని వృద్ధుడు తీవ్రంగా గాయపడే సంఘటన మదనపల్లిలో మంగళవారం జరిగింది.. టూ టౌన్ పోలీసుల కథనం మేరకు.. పట్టణం లోని సప్తగిరి నగర్ లో ఉంటున్న వెంకట రమణారెడ్డి (75), గుడికి పూజకు వెళ్లి వచ్చి ఆటోలో ఇంటిముందు దిగాడు. ఇంట్లోకి వెళ్లే సమయంలో మరో ఆటో వేగంగా వచ్చి వెంకటరమణ ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ గుర్తుని జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రథమసికతమ అతని పరిస్థితి విషమించడంతో బెంగళూరుకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉందని ఎస్ఐ తెలిపారు.

# బీసీలకు న్యాయం టిడిపితోనే సాధ్యం
## దాసరిపల్లి జయ చంద్రారెడ్డి

పెద్దమండ్యం, మేజర్‌న్యూస్: పెద్దమండ్యం మండల కేంద్రంలో మంగళ వారం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి జయహొ బిసి కార్యక్రమం అశేష జనవాహిని మధ్య అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయ చంద్రారెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో బీసీలను మాయమాటలతో మోసం చేసి వారిని నట్టేట ముంచిన ఈ అరాచక వైకాపా ప్రభుత్వాం పై బీసీలే ఉక్కు పాదం మోపి సాగనంపాలని గత చంద్రబాబు పాలనలో బీసీలకు పెద్దపీట వేసి వారికి కార్పొరేషన్ల ద్వారా రుణాలు, చేతివృత్తుల పరికరాలు, చంద్రన్న బీమా, విద్యార్థులకు గురుకుల స్థాయి విద్య, విదేశీ విద్య, రాజకీయంగా ప్రాధాన్యత ఇచ్చిందని నేటి ప్రభుత్వం బీసీలను కుర్చీ, పైసా నిధులు లేని కార్పొరేషన్లు, వారికి అందాల్సిన రాజకీయ రిజర్వేషన్లు హరించి వారికి అందాల్సిన 30 రకాల పథకాలను పూర్తిగా రద్దుచేసి వారిపై హత్యలు, దౌర్జన్యాలు, భూ దోపిడీలు, అక్రమ కేసులు బనాయించి పూర్తిగా అణగ తొక్కినట్లు చెప్పారు. రాబోయే మన ఉమ్మడి ప్రభుత్వంలో బీసీలకు ఉన్నత స్థానం కల్పించి కార్పొరేషన్లు పునరుద్ధరణ, బీసీ రక్షణ చట్టం, 50 ఏళ్లకే 4000 పెన్షన్, విదేశీ విద్య తోపాటు రద్దయిన పథకాలను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో ప్రతి బీసీ తన సోదరులతో సమానమని వారికి ఎలాంటి సమస్య వచ్చిన పరిష్కా రానికి అందుబాటులో ఉంటానని ప్రభుత్వపరంగా అందాల్సిన ప్రతి పథకాన్ని వారి గడపకు చేర్చే బాధ్యత తీసుకుంటానని ధీమాగా చెప్పారు. తంబళ్లపల్లెకు హంద్రినీవా సాగునీరు, ఫ్లోరైడ్ రహిత స్వచ్ఛమైన తాగునీరు, ఉపాధికి పారిశ్రామిక వాడలు, వ్యవసాయదారిత పరిశ్రమలు, ప్రతిని నిరుద్యోగికి ఉద్యోగం కల్పించే బాధ్యత తీసుకుంటానన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి గా నాతో పాటు ఎంపీ అభ్యర్థిగా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి బీసీలు ఐక మత్యంతో పని చేయాలని సూచించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్ మాట్లాడుతూ తంబళ్లపల్లి నియోజకవర్గంలో గత ఐదేళ్లుగా వైకాపా రాక్షస పాలన కొనసాగుతోందని వైకాపా నాయకులు చేసిన అరాచకాలకు బదులుగా రాబోయే ఎన్నికల్లో తమ ఓటుతో తరిమి తరిమి కొట్టాలని పిలుపు నిచ్చారు. ఎమ్మెల్యేగా జయ చంద్రారెడ్డి, ఎంపీగా కిరణ్ కుమార్ రెడ్డి గెలిస్తే తంబళ్లపల్లె సర్వతో ముఖాభివృద్ధి సాధించడం ఖాయమని తెలిపారు. పార్లమెంట్ బిసి నాయకుడు సురేంద్ర మాట్లాడుతూ పాలనలో బీసీలు పడిన కష్టాలకు బదులుగా వారికి వచ్చే ఎన్నికల్లో బీసీల సత్తా చాటి ఈ దౌర్జన్య



పాలనకు స్వస్తి చెప్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కి బీసీలే కీలకమని గత ఎన్నికల్లో వైకాపా చేసిన మోసానికి బలై పోయామని వచ్చే ఎన్నికల్లో తమ ఓటుతో వైకాపా అరాచక నాయకుల బెండు తీసి తంబళ్లపల్లి నియోజకవర్గ బహిష్కరణ చేయాలని పిలుపునిచ్చారు. తొలుత టిడిపి ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డికి మండలంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించి జయజయ ద్వానాలతో సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చంద్రబాబు, జయచంద్ర రెడ్డి నాయ కత్వాలు వర్ధిల్లాలి నినాదాలతో పెద్దమండెం మండల కేంద్రం మారు మ్రోగింది. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ పోతుల సాయినాథ్, టిడిపి మాజీ మండలాధ్యక్షుడు సిద్దవరం ప్రసాద్, తెలుగు యువత గంగాధర్, జనసేన అధ్యక్షుడు శంకర్, మాజీ ఎంపీపీ రజనీ దత్తాత్రేయ, మండల ఉపాధ్యక్షుడు హాసింసాబ్, తులసి ధర్ నాయుడు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు చిన్ని కృష్ణ, మాజీ మండల కన్వీనర్ విశ్వనాథరెడ్డి, పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి మౌలా, జనసేన ఉపాధ్యక్షులు పెద్ద రెడ్డప్ప, కార్యదర్శి రామ్మూర్తి, మాజీ సర్పంచ్ వేమయ్య, రాష్ట్ర మహిళా కార్యదర్శి గంగాదేవి, రైతు అధ్యక్షుడు మహేష్, గ్రామ అధ్యక్షుడు చిన్న రెడ్డి భాష, నాగూర్ వలి, సూర్య ప్రకాశ్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, హరి, ప్రచార కార్యదర్శి సాంబ, గల్లా నారాయణ, వేమారెడ్డి, అమర, కిట్టన్న, రవిచంద్ర, ప్రభాకర్, ప్రకాశ్ రెడ్డి, అష్రాఫ్, మండలంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జగన్ సభకు తరలి వెళ్లిన వైసీపీ శ్రేణులు



సుండుపల్లి, మేజర్‌న్యూస్: మదనపల్లి టిప్పు సుల్తాన్ గ్రౌండ్ లో జరిగే బస్సు యాత్రకు మండల కేంద్రం నుండి 30 బస్సులు,40 కారులలో ఏపీ టూరిజం డైరెక్టర్ అజంతారాణి , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట నియో జక వర్గం నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి పిలుపుమేరకు, నాయ కులు కార్యకర్తలు అభిమానులు, పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సుండుపల్లె నూతన బస్టాండ్ ఆవరణంలో యర్రపురెడ్డి అజయ్ రెడ్డితో పాటు ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి,ఏపీ టూరిజం డైరెక్టర్ అజంతా రాణి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ బీసీ మైనారిటీ ముఖ్య నాయకులు జండా ఊపి బస్సు లను ప్రారంభించి బయలుదేరి వెళ్లారు.

## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరదను కలిసిన బద్వేల్ నాయకులు



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి ని మంగళవారం నూతనంగా ఏర్పాటు చేసిన శిబిరం వద్ద బద్వేల్ టీడీపీ ప్రముఖ నాయకులు కలిసి పెద్దాయన ను సన్మానించారు. మేము కూడా పెద్దాయన గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో శివయ్య స్వామి, మస్తాన్ బాబు, లక్ష్మి ప్రసాద్, రాధయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ అభ్యర్థిని మార్చే ప్రసక్తే లేదు..
### టీవీఎస్ మూర్తి, కస్తూరి విశ్వనాథ నాయుడు..



రైల్వే కోడూరు మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు జనసేన పార్టీ అభ్యర్థి యనమల భాస్కర్ ను ఎటువంటి పరిస్థితుల్లో మార్చే ప్రసక్తి ఉండదని సీనియర్ నాయకులు పి వి ఎస్ మూర్తి కస్తూరి విశ్వనాధ నాయుడు అన్నారు మంగళవారం రైల్వే కోడూరు పట్టణంలోని తులసి రామ్ కళ్యాణ మండపం లో తెలుగుదేశం పార్టీ భారతీయ జనతా పార్టీ జనసేన పార్టీ కార్య కర్తలు నియోజకవర్గం స్థాయి నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ యనమల భాస్కర్ ను అభ్యర్థిగా ప్రకటించారు ఇప్పుడు వస్తున్న అపోలపై వారు వివరంగా పలువురు వివరించారు. యనమల భాస్కర్ విద్యావంతుడు కాబట్టి రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి తమ వంతు కృషి చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తారని అలాంటి వ్యక్తిని ఎమ్మెల్యేగా ఎన్నుకుంటే రైల్వేకోడూరు అభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారు ఎటువంటి పరిస్థితుల్లో యనమల భాస్కర ను మార్చే విధానం ఉండదని వారు తెలిపారు ఈ సందర్భంగా యనమల భాస్కర్ మాట్లాడుతూ తను రైల్వే కోడూరు ను అభివృద్ధి పథంలో నడిపిస్తానని ప్రజలందరూ తమను నమ్మి ఓట్లేసి గెలిపిస్తే తగిన న్యాయం చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు ఓబులవారిపల్లి చిట్వేలి తదితర మండలాల నుంచి వచ్చిన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త విశ్వేశ్వర నాయుడు, వెంకటేశ్వరరాజు, దినకర బాబు న్యాయవాది రెడ్డయ్య, నాయుడు ఉత్తరాది శివకుమార్ తదితరులు పాల్గొన్నారు...

## సుబ్బారావు కుటుంబ ఆత్మహత్య విచారణపై జాప్యం తగదు



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్: గత కొద్ది రోజుల కిందట ఒంటిమిట్ట మండలం కొత్తమాధవరం గ్రామానికి చెందిన పద్మశాలి కుటుంబమైన పాల. సుబ్బారావు, పాల.పద్మ, తమ కూతురు పాల.వినయ అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాల విచారణ చేపట్టడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారంటూ మంగళవారం రాష్ట్ర చేనేత సంఘ కార్మిక అధ్యక్ష, కార్యదర్శి మాధవస్వామి మృతుడు సుబ్బారావు స్వగృహంలో రెవెన్యూ అధి కారులను విమర్శించాడు. ముందుగా సుబ్బారావు కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాల తోడుంటామని కుటుంబ సభ్యులకు తెలియ జేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ సుబ్బారావు కుటుంబ ఆత్మహత్యకు గల కారణాలను, కారకులను వెలికితియకుండా ఈ కేసు నుంచి బయట పడేందుకు రెవెన్యూ అధికారులు అభయ హస్తం ఇస్తున్నారని కావాలనే రెవెన్యూ అధికారులు దర్యాప్తు చేయకుండా నిర్లక్ష్యంగా ఉంటున్నారన్నారు. జాప్యం చేయకుండా కారకులను శిక్షించకపోతే ఆందోళన చేయడం తప్ప దన్నారు. అంతేకాకుండా ప్రభుత్వము ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకొని కోటి రూపాయలు నష్టపరిహారం అందించి సుబ్బారావు పెద్ద కుమార్తె అయిన లక్ష్మీ ప్రసన్నకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో కొంతమంది అధికార పార్టీ అక్రమార్కుల భూ ధన దాహానికి ఒక కుటుంబమంతా బలై చిన్నాభిన్నమైందన్నారు. కావున వీలైనంత తొందరగా పోలీసు ,రెవెన్యూ అధికారులు స్పందించి ఆత్మహత్యకు గల కారకులను తెలుసుకొని దర్యాప్తును వేగవంతం చేసి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని రెవెన్యూ , పోలీసు అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలమర్రి. నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి.చంద్ర, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య బషీరునిస, గంగా సురేష్, బాలాజీ, హరి ,గిరిబాబు, కృష్ణారావు, లక్ష్మయ్య, వరప్రసాద్, కట్ట .యానాదయ్య తదితరులు ఉన్నారు.

## సంక్షేమ సారథిని మళ్లీ గెలిపించుకుందాం : నరేన్ రామాంజుల రెడ్డి



చెన్నూరు,మేజర్‌న్యూస్:కులం,మతం,పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన సంక్షేమ సారధి సీఎం వైఎస్ జగన్‌ను తిరిగి గెలిపించు కుందామని సికే దీన్నే జడ్పిటిసి నరేన్ రామాంజుల రెడ్డి ప్రజలను విజ్ఞప్తి చేశారు. మంగళవారం చెన్నూరు గ్రామ పంచాయతీలోని 3వ వార్డులో తన తండ్రి పి.రవీంద్రనాథ్ రెడ్డి,ఎంపి అవినాష్ రెడ్డికి మద్దతుగా ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రచారానికి విచ్చేసిన నరేన్ రెడ్డికి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికి పూలమాలలు దుశాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి సీఎం జగన్ పాలనలో మేలు జరిగిందన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో సైతం ప్రజలకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు.గ్రామ స్వరాజ్యం ప్రజలకు అందుబాట ంలోకి తెచ్చిందని. విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చిందని తెలిపారు. చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చ కుండా మోసం చేసిన విషయం గుర్తు చేశారు. అందుకే ప్రజలను మోసం చేసేవారికన్న ప్రజలకు సాయం చేసే పాలకుడిని ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, పి.నిత్య పూజయ్య,ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,జి.ఎన్ భాస్కర్ రెడ్డి,ఆర్ వి ఎస్ ఆర్,పి.గణేష్ రెడ్డి, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, అర్ ఎస్ అర్ చిన్నా, అర్.సి కొండారెడ్డి,నిరంజన్ రెడ్డి, శ్రీనివాసరాజు,గుమ్మల మధుసూదన్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామమూర్తి, రఘురామి రెడ్డి, ఎస్.నారాయణ రెడ్డి, తుంగా చంద్రా యాదవ్,సీతారాం, అన్నమయ్య, కృష్ణ, పండు, రామాంజ నేయులు, సత్య రాజు,ఎం.మాధవ్ రెడ్డి, ప్రదీప్ కుమార్ రెడ్డి, మెడికల్ రవి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైసిపిని ఓడించడమే లక్ష్యంగా పనిచేయాలి

### రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : నియోజకవర్గంలో ఏం జరుగుతుందో టీడీపీ అధిష్టానం పట్టించు కోకుండా డబ్బులకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తుందని బావోద్వేగానికి లోనయ్యారు. టీడీపీ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి పంతగాని నరసింహప్రసాద్. 2019లో ఎన్నికల్లో ఓటమి పాలు అయిన తరువాత కూడా 5 ఏళ్ల పాటు పార్టీ కోసం కార్యకర్తల కోసం అహర్నిశలు కష్టపడుతూ కేసులకి వైసీపీ నాయకుల బెదిరింపులకి భయపడకుండా వైసీపీ అరాచకాలను సోషల్ మీడియా ద్వారా వివిధ వేషధారణలో నటిస్తూ ఎండ గట్టిన తనను పార్టీ గుర్తించలేదని, కేవలం డబ్బుకు మాత్రమే అదిష్టానం ప్రాధాన్యం ఇస్తుందని కనీసం తనని సంప్రదించకుండా పార్టీ నిర్ణయం తీసుకుందని బావోద్వేగానికి లోనయ్యాడు పంతగాని. పొత్తులో భాగంగా కోడూరు స్థానాన్ని జనసేనకు కేటాయించి అభ్యర్థిని ఖరారు చేసిన తరువాత కోడూరులో చోటు చేసుకుంటున్న పరిణామాలు అంటే కోడూరు టీడీపీ ఇన్‌చార్జ్ ముక్కరూపానందరెడ్డి అనుచరుడు జనసేనలో చేరి జనసేన అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడని వార్తలు వస్తుండడంతో కోడూరులో సమన్వయ కమిటీని ఏర్పాటు చేసి అందరి ఆమోదయోగ్యంగా మంచి నిర్ణయం తీసుకొని అభ్యర్థిని ఖరారు చెయ్యాలని కోరారు. టికెట్ ఎవరికిచ్చిన వైసిపి ఓటమే లక్ష్యంగా పనిచేయాలని ఈ సమావేశంలో వక్తలు పేర్కొన్నారు.

## మేమంత సిద్ధం సభకు తరలిన వైకాపా శ్రేణులు



గాలివీడు,మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నమయ్య జిల్లా మదనపల్లి లో తలపెట్టిన మేమంతా సిద్ధం సమావేశానికి మంగళవారం గాలివీడు మండలం నుంచి వైకాపా నేతలు అభిమానులు తరలివెళ్లారు. గోరాన్ చెరువు , వెలిగల్లు , తూముకుంట అరవీడు నూలివీడు తదితర గ్రామాల నుండి ఆయా గ్రామాల వైకాపా నాయుకుల అధ్వర్యంలో భారీగా వైసిపి శ్రేణులు తరలి వెళ్ళారు.ఈ కార్యక్రమ ఏర్పాట్లను మండల వైసీపీ కన్వీనర్ మిట్టపల్లి యదు భూషణ్ రెడ్డి , పలువురు మండల వైసిపి నాయకులు సమీక్షించారు. సంక్షేమానికి అర్థం వైసిపి ప్రభుత్వం అని, ప్రజలు సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీని తిరిగి వైసిపికి అందిస్తారని ఈ సందర్భంగా మండల వైకాపా కన్వీనర్ యధుభూషణ్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎంత మంది కలిసి కుయుక్తులు పన్నినా ప్రజల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్ల ఉన్న విశ్వాసాన్ని దూరం చేయలేరని వారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు, పలువురు పార్టీ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వైకాపా తీర్థం పుచ్చుకున్న డాక్టర్ ఏ.వి.సుబ్బారెడ్డి



మదనపల్లె,మేజర్ న్యూస్ : మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా మంగళవారం సత్యసాయి జిల్లా చీకటిమానిపల్లె బస చేసిన ప్రదేశంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ సమక్షంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత,రాజంపేట జిల్లా మాజీ అధ్యక్షుడు,ఆప్నా స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ ఏ.వీ.సుబ్బారెడ్డి వైయస్సార్‌సిపిలో చేరారు.పార్టీ అధినేత జగన్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో వైయస్సార్‌సిపి విజయానికి కృషి చేస్తామని ప్రకటించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డితోనే సంక్షేమ పథకాల అమలు సాధ్యమన్నారు. ఆయన ప్రజలకు మంచి చేస్తుంటే ప్రతిపక్ష పార్టీల నాయకులు చూసి ఓర్వలేకపోతున్నారని విమర్శలు గుప్పించారు. తిరిగి రాష్ట్రంలో వైసీపీ ప్రభంజనం సృష్టించనుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు,వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## మదనపల్లె కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మల్లెల పవన్ కుమార్ రెడ్డి



మదనపల్లె, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా,మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మల్లెల పవన్ కుమార్ రెడ్డి నియమితులయ్యారు. మంగళవారం ఏఐసిసి, ఏపీసిసి రాష్ట్రవ్యాప్తంగా ఎంపీ, ఎమ్మెల్యేల అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది.ఈ నేపథ్యంలో మదనపల్లి నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా మల్లెల పవన్ కుమార్ రెడ్డి పేరును ఖరారు చేసింది. మల్లెల పవన్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు చేరువయ్యారు.అంతేకాకుండా పలు ఆలయాల నిర్మాణానికి తనవంతు సహాయ,సహకారాలు అందించారు. మల్లెల ఫౌండేషన్ స్థాపించి నిరంతరం ప్రజాసేవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.నియోజకవర్గంలో ఆయన సేవలను గుర్తించి కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు చేసింది.ఇందులో భాగంగా మల్లెల పవన్ కుమార్ రెడ్డికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైయస్సార్సీపి విజయాన్ని ఎవరు ఆపలేరు ఎమ్మెల్యే డాక్టర్ సుధా



బద్వేలు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని ఓడించడం కోసం రాష్ట్రంలో మూడు పార్టీలు ఏకమయ్యాయని చిత్తశుద్ధి లేని పార్టీలు కూటమిగా ఏర్పడినా వైయస్సార్సీపి విజయాన్ని అడుకోలేరని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రం సిద్ధవటం రోడ్డులోని విద్యానగర్, ఆర్టీటిఓ ఆఫీస్,నోబుల్ స్కూల్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సుధా మాట్లాడుతూ 2014లో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలలో ఒకటి కూడా అమలు చేయలేదని వారన్నారు ఆయన ప్రజలను మభ్యపెట్టేందుకు అబద్ధాలు చెబుతున్నారని అవ్వ తాతలకు పెన్షన్లు ఇవ్వకుండా అడ్డుపడ్డారని విమర్శించారు. జగనన్న చేసిన అభివృద్ధి కనిపించడం లేదన్నారు జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అయితే వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తారని నవరత్నాల పథకాలు కొనసాగుతాయని రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అభ్యర్థిగా ఎంపి అభ్యర్థిగా వినాష్ రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ సుధాను గెలిపించాలని ఆమె కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బద్వేలు వైయస్ఆర్సీపీ అబ్జర్వర్ నిమ్మకాయల సుధాకర్ రెడ్డి,వైఎస్ఆర్సిపి మున్సిపాలిటీ కన్వీనర్ ఈ.వై.యద్దారెడ్డి వైఎస్ఆర్సిపి బద్వేలు పట్టణ అధ్యక్షుడు గుర్రంపాటి సుందర రామిరెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్లు ఎర్రగోళ్ల గోపాలస్వామి,రాచపూడి వెంకటసాయికృష్ణ 15వ వార్డు ఇంచార్జ్ సరిటాల మౌలాలి 17వ వార్డు కౌన్సిలర్ దుద్దుకూరి ఏపీ మైన్స్ డైరెక్టర్ బాల మునిరెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సింగనమల్ల వెంకటేశ్వర్లు వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నల్లారిని ఘనంగా సత్కరించిన కుప్పాల



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : సిద్ధవటం మండలం పాలకొండ్రాయిని గ్రామానికి చెందిన ఉమ్మడి కడప జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కుప్పాల వెంకటసుబ్బయ్య మంగళవారం మాజీ ముఖ్యమంత్రి, పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని కలిసి ఘనంగా శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట కార్య నిర్వహణ కార్యదర్శి బాలిశెట్టి హరి ప్రసాద్, బండారు నటరాజన్ మాజీ గ్రంథాలయ చైర్మన్ రామకోటి,రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎలక్షన్ లో ఎన్డీఏ కూటమి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలిపామని, రాయలసీమ అభివృద్ధి బాటలో నడవాలంటే నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కే సాధ్యమని, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రిగా అనుభవం ఉన్న వ్యక్తి అని ఆయన అన్నారు.రాబోయే ఎమ్మెల్యే ఎలక్షన్లో పార్లమెంట్ అభ్యర్థిగా కిరణ్ కుమార్ రెడ్డి, అఖండమైన మెజార్టీతో గెలుపు ఖాయమని ఆయన అన్నారు.

## సీఎం జగన్ తోనే రాష్ట్ర అభివృద్ధి

### రెండోసారి వైయస్ జగన్‌ను సీఎంగా ఆదరించండి ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే రాష్ట్రం అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు మంగళవారం జమ్మలమడుగు మండల పరిధిలోని గూడెం చెరువు పంచాయతీలోని రాజీవ్ నగర్ కాలనీలో జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో తిరుగుతూ జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తెలియచేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, 2వ సారి ముఖ్యమంత్రిగా జగనన్నకు అవకాశంకల్పించాలని మీకు మరింత సేవ చేయడానికి ముందుకు వచ్చానని ప్రతి ఒక్కరు తనకు, ఎంపీ అభ్యర్థి అయిన అవినాష్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి మరొకసారి జగనన్నను ముఖ్యమంత్రి గెలిపించుకోవలసిన భాధ్యత మన అందరిదీ అని తెలిపారు. ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందే విధంగా వైఎస్ జగనన్న ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు రెండోసారి నన్ను ఎమ్మెల్యేగా, జగనన్న ముఖ్యమంత్రిగా, ఎంపీగా వైఎస్ అవినాష్ రెడ్డిని గెలిపించుకుంటే రాష్ట్రం మరింత అభివృద్ధి జరిగేందుకు వీలుంటుందని తెలిపారు. జగన్ పాదయాత్రలో ఇచ్చిన నవరత్నాల హామీలను ప్రతి ఒక్కటి నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కిందని అలాంటి అభివృద్ధి చేసే ముఖ్యమంత్రిని మరి ఎప్పుడు ఏనాడు చూడలేరని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు జమ్మలమడుగు కౌన్సిలర్ పోచిరెడ్డి నాగేశ్వర్ రెడ్డి హనుమంత రెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేమంతా సిద్ధం సభకు భారీగా హాజరైన ప్రజలు

### జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా



మదనపల్లె, మేజర్ న్యూస్: మదనపల్లెలో జరిగిన మేమంతా సిద్ధం బహిరంగ సభకు 14 వార్డు నుండి పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి తరలించారు అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ. కరీముల్లా. మంగళవారం సాయంత్రం స్థానిక కదిరి రోడ్డు టిప్పు సుల్తాన్ మైదానంలో సి.ఎం.వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం బహిరంగ సభ జరిగింది.ఈ సభకు మదనపల్లి పట్టణం14వ వార్డు శేష్ మహల్ థియేటర్ వద్ద నుండి వార్డు కౌన్సిలర్ షేక్ షబానాతో కలిసి ప్రజలను బహిరంగ సభకు తీసుకు వెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్.ఏ.కరీముల్లా మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రజలను జాగృతం చేయడానికి మేమంతా సిద్ధం పేరుతో బస్సుయాత్ర ద్వారా వస్తున్న పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి ముస్లిం మైనారిటీలతోపాటు అన్ని వర్గాల ప్రజలు ఎన్నికల్లో గెలిపించడానికి మేము సిద్ధం అంటూ మద్దతు ఇవ్వడం జరుగుతోందని పేర్కొన్నారు.కావున 2024లో తిరిగి 2019 ప్రభంజనం పునరావృతమం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.ప్రతి కుటుంబానికి మేలు చేసిన జగనన్న ప్రభుత్వం పట్ల ప్రజలు ఋణం తీర్చుకోవడానికి సిద్ధంగా వున్నారని ఇందుకు బస్సుయాత్ర పొడవున ప్రజల చూపిస్తున్న ఆధరాభి మానాలే నిదర్శనమన్నారు.మదనపల్లి నియోజకవర్గంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డిల పర్యవేక్షణలో వైఎస్ఆర్సిపి అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ విజయం తథ్యమని పేర్కొన్నారు.

# చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి: మండిపల్లి

రామాపురం, మేజర్‌న్యూస్:తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని చిట్లురు పంచాయతీలోని చెరువు ముందర పల్లి. కొండవాండ్లపల్లి .హరిజనవాడ. రాఘవ రెడ్డి గారి పల్లి. చేనిక్కాయల పల్లి మజ్జిగవాండ్లపల్లి. ముసలి రెడ్డి గారి పల్లి .చిట్లురు కస్బా. నారాయణ రెడ్డి గారి పల్లి. హరిజనవాడ. గ్రామంలో మంగళవారం టిడిపి నాయకులు కార్యకర్తలతో కలసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో ఆయనకు పూలమాలలతో మహిళలు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి ప్రచారంలో తాను రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను. తమను టిడిపి పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తే నియోజకవర్గం అంతా అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన ముసల్ రెడ్డి గారి పల్లి లోని గాలివీటి సురేంద్రనాథ్ రెడ్డి స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో భాగంగా ఏ పార్టీ నాయకులుఅయినా గానీ ప్రచారం చేసుకోవొచ్చునని అధి కార దర్పముతో రాయచోటి ఎమ్మెల్యే. శ్రీకాంత్ రెడ్డి వైసీపీ నాయకులు టిడిపి నాయకులను కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అలాంటివి మా దృష్టికి వస్తే ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. టిడిపి కార్యకర్తలు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని ఏ సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకువస్తే మీ సమస్యను నా సమస్యగా తీసుకుంటానాని కార్యకర్తలకు ఆయన భరోసా ఇచ్చారు.

### పలు కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపిలో చేరిక.



మండలంలోని చిట్లురు గ్రామంలో రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండీపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా చిట్లూరు హరిజనవాడ లో సుమారు 40 కుటుంబాలు వైసిపి పార్టీ నుంచి టిడిపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాష, మాజీ జెడ్పిటిసి నాగ సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు గడికోట భాస్కర్ రెడ్డి, బాలిసెట్టి చంద్రమౌళి, గాలివీటి సురేంద్ర రెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, లక్ష్మిరెడ్డి, హరినాద్ రెడ్డి, రమేష్ రెడ్డి, ఈశ్వరయ్య, వెంకటరమణ, దర్బార్, చిన్నప్ప, మల్లికార్జున, శ్రీనివాసులు, సుబ్బయ్య, లక్ష్మయ్య, వినోద్, వెంకట్రామిరెడ్డి, యోగాంజనేయరెడ్డి, దేవ, బాలకృష్ణ, కృష్ణయ్య, రెడ్డయ్య, బాబు, నాగభూషణ్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# కూటమి కుతంత్రాలను తిప్పికొట్టండి

మదనపల్లె, మేజర్‌న్యూస్ : సంక్షేమ పథకాలు యధావిధిగా మీ ఇంటికి చేరాలంటే వైయస్సార్సీపి గెలిపించండని,నిరుపేదల వ్యతిరేకులు, పెత్తం దారులను ఓడించండని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు పిలుపు నిచ్చారు. అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం,టిప్పు సుల్తాన్ మైదానంలో ఏర్పాటు చేసిన మేమంతా సిద్ధం భారీ బహిరంగ సభకు ముఖ్య మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాజంపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, అన్నమయ్య జిల్లా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థులైన పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి,గడికోట శ్రీకాంత్ రెడ్డి,చింతల రామ చంద్రారెడ్డి, నిసార్ అహ్మద్, కోరుముట్ల శ్రీనివాసులు,మహిళా కమిషన్ మాజీ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ,జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు,మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, గంట నరహరి, ఏపీఎండిసి చైర్ పర్సన్ షమీం అస్లాం,జడ్పిటిసి ఉదయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి,రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి లియాఖత్ అలీ, మదనపల్లె మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి,వైస్ చైర్మన్లు జింకా వెంకటాచలపతి,నూర్ అజాం, జేసిఎస్ ఇంచార్జిలు అనంత మునిశేఖర్,బాబాజాన్,నాగరాజు,యువ నాయకులు బి.శశాంక్ రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ మదనపల్లెలో కనిపిస్తున్న ప్రజాభిమానం, జనసముద్రంలా తలపిస్తోందన్నారు సీఎం జగన్.పేదల వ్యతిరేకులను, పెత్తందారులను,ప్రతిపక్ష కూటమిని ఓడించాలన్న సంకల్పంతో తరలి వచ్చిన సమరయోధుల సముద్రంలా కనిపిస్తుందని తెలిపారు.ప్రజల ఉత్సాహం చూస్తుంటే మరో ఆరు వారాల్లో జరగబోయే కురుక్షేత్రం సంగ్రామంలో పేదల పక్షాన,పేదల భవిష్యత్తు కోసం భవిష్యత్తులో గొప్ప విజయం కళ్ల ఎదుటే కనిపిస్తుందన్నారు.

### చంద్రబాబుకు ఒంటరిగా పోటీ చేసే దమ్ము లేదు

ఇంటింటికి మంచి చేశామని, ప్రతి గ్రామానికి మంచి చేశామని,ఆ మంచిని ప్రతి గడపకు వివరించి ఓట్లు అడుగుతన్నామని తెలిపారు.అధికారం కోసం గుంపులుగా తోడేళ్లుగా జెండాలు జత కట్టి అబద్ధాలతో వస్తున్నారని ప్రతిపక్ష కూటమిని ఉద్దేశించి విమర్శలు గుప్పించారు.ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసే దమ్ము, ధైర్యం ఏ ఒక్కరికీ లేదని దుయ్యబట్టారు.ఒక్కడిపై ఇంతమంది దాడి చేస్తున్నారో చూడాలని అన్నారు.

### ఎన్ని పార్టీలు ఏకమైనా విజయం వైకాపాదే

ఇంతమంది జతకట్టి వచ్చినా వాళ్లకు తెలియని విషయం ఏంటంటే,99 మార్కులు తెచ్చుకున్న విద్యార్థి పరీక్షలకు భయపడుతాడా?. అటు వైపు గతంలో పరీక్షలు రాసి 10 మార్కులు కూడా తెచ్చుకొని ఉన్నారు.ఇటు ఎన్నికల మేనిఫెస్టోను భగవద్గీత,బైబిల్,ఖురాన్లా భావించి 99 శాతం హామీలు నెరవేర్చిన మీ జగన్ ఉన్నారు.విలువలు,విశ్వసనీయత లేని వారు 30 పార్టీలు కలిసి వచ్చినా భయపడతామా.మేము మంచి చేయకపోతే ఇంతమంది కలిసి మాపై పోటీ చేస్తారా? 10 శాతం హామీలు కూడా నెరవేర్చలేని చంద్రబాబు మా ముందు నిలబడగలరా. విపక్షాల పొత్తులు చూసి ఎవరూ భయపడటం లేదు మనకు ఓటు వేయని వారికి కూడా సంక్షేమ పథకాలు అందించాం. ఇంటింటికి వెళ్లి ఓటు అడిగే నైతిక హక్కు మనకు మాత్రమే ఉందని పేర్కొన్నారు.పాలనలో వినూత్నమైన మార్పులు తీసుకొచ్చామని సంక్షేమ పథకాల ద్వారా అర్హులందరికీ లబ్ధిని చేకూర్చామన్నారు.2014 ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి చంద్రబాబు ప్రజలను మోసం చేశారన్నారు.మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు పశుపుపతి రూపంలో ప్రజలకు తప్పుడు హామీలు ఇస్తున్నారని ఆరోపించారు. విశ్వసనీత, విలువలకు మేము ప్రతి నిధులమని, మోసం, నయవంచన, కుట్రలు, కుతంత్రాలకు చంద్రబాబు,పవన్ ప్రతినిధులుగా ఆయన అభివర్ణించారు. రైతులు, మహిళలు, విద్యార్థులు,కార్మికులు కర్షికుల జీవితాల్లో వెలుగులు నింపామన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని త్వరలో జరగబోవు శాసనసభ ఎన్నికల్లో 175/175 అసెంబ్లీ స్థానాలు, 25/25 పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకుని డబుల్ సెంచరీ కొట్టడం ఖాయమన్నారు. అన్నమయ్య జిల్లాలో ఎంపీ మిథున్ రెడ్డిని, మదనపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ లను తిరుగులేని మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.నిస్సార్ అహ్మద్ ఓ సామాన్య ఉద్యోగి అని, అతనికి ఎమ్మెల్యే టికెట్ కేటాయించామని, ఆశీర్వదించి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు.అలాగే అన్నమయ్య జిల్లాలో ఇతర ఎమ్మెల్యే అభ్యర్థులను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఆస్తి కోసం కుటుంబంపై హత్యాయత్నం



మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :కురబలకోట మండలంలో ఆస్తి కాజేయడానికి ఓ రౌడి బ్యాచ్ రెచ్చి పోయింది. ఓ కుటుంబంపై అర్థ రాత్రి వేల మూకుమ్మడిగా దాడి చేసి హత్యా యత్నంకు పాల్పడింది. తీవ్ర కలకలం రేపిన ఘటనపై బాదితులు, జిల్లా ఆస్పత్రి ఔట్ పోస్టు పోలీసుల కథనం మేరకు వివరాలు..కురబలకోట మండలంలోని నందిరెడ్డిపల్లె పంచాయతీ, ఎరజేనుపల్లికి చెందిన దంపతులు వై.అమరనాథ రెడ్డి, రెడ్డెమ్మ లకు ఖరీదైన కొంత భూమి ఉంది. ఆ భూమి పై కన్నేసిన స్థానికంగా వుండే ఓ రౌడీ బ్యాచ్ మొదట వారికి ప్రత్యర్థుల కుటుంబీకులను ఇద్దరిని అనుకూలంగా మార్చుకున్నారు. అప్పు డప్పుడు కొంత నగదు ముట్ట జెప్పి అగ్రిమెంట్లు రాసుకున్నారు. కారు చౌకగా కొంత ఆస్తిని కాజేశారు. ఇంకా మిగిలిన భూమి పై కన్నేశారు. మిగతా భూమిని కూడా రాసివ్వాలని గత కొన్ని రోజులుగా దంపతులపై బెదిరింపులకు పాల్పడుతున్న అక్రమ మద్యం అమ్ముతూ, భూ దందాలకు పాల్పాడే ఓ రౌడీ బ్యాచ్ ఒత్తిడి తెచ్చింది. అర్థ రాత్రి ఎరజేనుపల్లికి చేరుకొన్న ఆ బ్యాచ్ ఇంట్లో నిద్రిస్తున్న భూ యజమానులు వై అమర్నాథ్ రెడ్డి, రెడ్డెమ్మలను ఆస్తి రాసివ్వాలని కోరింది. వారి కుటుంబంలోని వారిని అడ్డం పెట్టుకుని గొడవకు దిగింది. భయ భ్రాంతులకు గురి చేసింది. భూమి రాసివ్వం... తమకు ఇద్దరు పసి పిల్లలు ఉన్నారని భూ యజమానులు నిరాకరించారు. దీంతో రెచ్చి పోయిన ఆ రౌడీ మూకల బ్యాచ్ దంపతులను బయటకు లాక్కొచ్చి కాళ్ళతో తన్నుతూ, రాళ్లతో కొడుతుంటే బాదితుల పిల్లలు భయపడి డైల్ 100 కు ఫోన్ చేశారు. ఫోన్ ఎత్తకపోవడంతో రౌడీల దాడిలో గాయపడ్డ బాదితులను వారిపిల్లలే స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్య చికిత్సలు అందిస్తున్నారు.

# బద్వేలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విజయ జ్యోతి



బద్వేల్, మేజర్ న్యూస్ :బద్వేల్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు కలసపాడు కు చెందిన ఎన్ డి విజయ జ్యోతి పేరు ఖరారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని లో కడప జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసే వారిని ఎంపిక చేసే క్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి, పిసిసి, వైస్ ప్రెసిడెంట్ బండిజకరయ్య రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్.ఏ.సత్తార్ కడప కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కలసి విజయవాడలో కడప జిల్లాలో ఎమ్మెల్యే అభ్యర్థు లుగా పోటీచేసే అభ్యర్థుల విషయమై కసరత్తు చేశారు.ఈ సంద ర్భంగా గతంలో కడప జిల్లా బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసి అతి తక్కువ శాతం ఓట్లతో అపజయం పాలైన విజయ జ్యోతి బద్వేలు నియోజకవర్గ అభ్యర్థిగా నియమించ నున్నట్లు తెలి సింది గతంలో 2014 శాసనసభ ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా పోటీచేసి అతి స్వల్ప ఓట్లతో ఓటమి చెందిన ఎన్.డి. విజయ జ్యోతికి యోగి వేమన యూనివర్సిటీ పాలకమండలి సభ్యురాలుగా కూడా పనిచేశారు బద్వేలు నియోజకవర్గంలోని అన్ని మండలాలలో బంధువులు స్నేహితులు పలువురు అభిమానులు ఉన్నారు వృత్తిరీత్యా రాయలసీమ గ్రామీణ బ్యాంకు మేనేజర్ గా కలసపాడు పోరు మామిళ్ల, బద్వేలు, కాశినాయన తదితర ప్రాంతాలలో పనిచేసిన అనుభవంతో అత్యధిక ఓటుబ్యాంకు ఉందని మేధావులు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు ప్రస్తుతం దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేసేందుకు చైతన్యవంతులైన ప్రజలు ఓటర్లు అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.వైయస్ షర్మిల పిసిసి బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్న అభిప్రాయం జిల్లా ప్రజలను బలంగా నాటుకున్నట్టు తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీలో పలు పార్టీల నుండి సీనియర్ నాయకులు కార్యకర్తలు అభి మానులు స్వచ్ఛం దంగా ముందుకు వచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నా రన్న అభిప్రాయం ప్రజల్లో బలంగా ఉంది కాబట్టి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో విజయం సాధించవచ్చు అని చెప్పి నియోజకవర్గ మండల గ్రామస్థాయిలో ప్రజలు మేధావులు పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# మళ్ళీ జగన్ రావాలి

## వైసీపీ అభ్యర్థి రాచమల్లు



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని పేదలకు సంక్షేమ పథకాలు నేరుగా అందేలా చూడాలంటే జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, వైసీపీ నాయకులు పిలుపునిచ్చారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, సతీమణి రమాదేవి లు ఓటర్లను, ప్రజల ను ఫ్యాన్ గుర్తు కు ఓటు వెయ్యాలని అభ్యర్థించారు.స్థానిక సోములవారిపల్లి పంచాయతీ ఈశ్వర్ రెడ్డి నగర్ 1వ, 2వ ఎంపిటీసీ పరిధిలో ఇంటింటి ప్రచారం ఎంపిపి శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈసంద ర్భంగా కరపత్రాలు పంచి వైసీపీ ప్రభుత్వ అభి వృద్ధిని వివరించారు. అనంతరం నేతలు మాట్లాడిన ఐదేళ్ల కాలంలో జగన్మో హన్ రెడ్డి ముఖ్య మంత్రి సంక్షేమ పథకాలు పేదలకు నేరుగా అందాలంటే జగనే రావాలి పనులు, సంక్షేమం, మేనిఫెస్టోలను 99 శాతం అమలు చేసిన చరిత్ర తమకే దక్కిం దన్నారు. ఈ ఎన్నికలు అన్ని కులాల పేదలు వైకాపాకు మద్ద తుగా ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ప్రశాంతి, ఉప సర్పంచ్ మర్తల కృష్ణ రెడ్డి, గురమ్మ, గోటూరు వెంకటేష్, పల్లా లక్షి దేవి, గోపి రెడ్డి రమణయ్య, లాయల్ సుబ్బయ్య, ప్రజలు మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.SURYAA.com



## నవోదయ సీటు సాధించిన విద్యార్థికి పలువురు అభినందనలు

కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని కొండపేట గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు పాలకొలను రామచంద్రారెడ్డి కుమారుడు రామ చరితార్థ రెడ్డి జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష నందు 6వ తరగతికి అర్హత సాధించాడు అబ్బాయి తల్లి విజయలక్ష్మీదేవి గ్రామ సచివాలయ ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తున్నారు. చిన్నప్పటి నుండి రామచరితార్థరెడ్డి చదువులో ముందంజలో ఉంటూ తల్లి దండ్రుల ప్రోత్సాహంతో మొదటి ప్రయత్నంలోనే సీటు సాధించడం అభినందనీయమని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి తెలిపారు. కొండపేట మారుమూల గ్రామం అయినప్పటికీ విద్యా పరంగా బాగా అభివద్ధి చెంది,మంచి మంచి ఉద్యోగాలు సాధించడం సంతోషదాయకమన్నారు. గ్రామీణ ప్రాంతాలు విద్యాపరంగా పురోగతి చెందినపుడే దేశ అభివృద్ధి సాధ్యమన్నారు.

## నేడు శ్రీ గోవిందమాంబ ఆరాధన



బి.మఠం, మేజర్‌న్యూస్: జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ధర్మపత్ని శ్రీ మాతా గోవిందమాంబ అమ్మవారి ఆరాధన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. స్వస్తినామ సంవత్సర పాల్గొన బహుళ దశమి బుధవారం శ్రీ గోవిందమాంబ అమ్మవారు జీవ సమాధి నిష్ట వహించిన పవిత్రమైనసుదినం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు కార్యక్రమాలు ద్వార పూజ రాత్రికి ఊరేగింపులో భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు తెలిపారు.

## ప్రధాన రాజకీయ పార్టీలు బూతులు ఆక్రమించకుండా చూడాలి



కడప ఏడురోడ్లు, మేజర్‌న్యూస్: రాబోయే 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని రాజకీయ ప్రధాన పార్టీలు బూతులు ఆక్రమించకుండా చూడాలని తమ పార్టీ అధ్యక్షుడు జెడి లక్ష్మీ నారాయణ కేంద్ర ఎన్నికల కమిషన్ పిర్యాదు చేసినట్లు జై భారత్ నేషనల్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు ఎన్నికల్లో బూతులు ఆక్రమించడం, ప్రజలను భయాందోళనలకు గురి చేయకుండా పోలింగ్ బూతుల్లో దూరి రిగ్గింగ్ కు పాల్పడ కుండా సిసిటివిలు వెబ్ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన ప్రత్యేక అధికారిని నియమించాలని కోరారన్నారు రాష్ట్రంలో ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని ఎన్నికల కమిషన్ కోరినట్లు ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి రవిశంకర్ తెలిపారు.

## అత్యవసర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్



కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్: అత్యవసర విధులలో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఎంసెట్ సర్వీసెస్ కేటగిరీ క్రింద పోస్టల్ బ్యాలెట్ సదుపాయము కల్పించడం జరిగిందని డిఆర్డీఏ పిడి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి ఆనంద్ నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని డిఆర్డీఏ మీటింగ్ హాల్ నందు పోస్టల్ బ్యాలెట్ పై డిఆర్డీఏ పిడి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి ఆనంద్ నాయక్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనరల్ ఎలక్షన్స్, 2024 లో భాగంగా వైఎస్ఆర్ కడప జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రాసెస్ లో భాగంగా, పోలింగ్ రోజున 33 అత్యవసర విభాగాల, శాఖలలో, అత్యవసర విధులలో పాల్గొ ను సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఎసెన్షియల్ సర్వీసెస్ కేటగిరీ క్రింద పోస్టల్ బ్యాలెట్ సదుపాయము ఏర్పాటు చేయుటకు ఆయా శాఖల విభాగాధిపతులచే నియమించబ డిన నోడల్ అధికారులతో జిల్లా పోస్టల్ బాలట్ నోడల్ అధికారి /పథక సంచాలకులు, డిఆర్డీఏ వారు సమావేశం నిర్వహించి, ఎసెన్షియల్ సర్వీసెస్ డిపార్ట్మెంట్స్ సిబ్బందికి పోస్టల్ బాలట్ సదుపాయం గురించి క్షుణ్ణంగా వివరించడం జరిగింది. అత్యవసర సర్వీసుల శాఖల నోడల్ అధికారులు వ్యక్తపరిచిన సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. అందరినీ సకాలంలో పోస్టల్ బ్యాలెట్ అవసరమైన సిబ్బంది వివరాలను నిర్దేశిత ప్రోఫార్మలో ఏప్రిల్ 10 వ తేదీ లోపల సమర్పించవలసినదిగా తెలుపడమైనది.ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ ఏపీవో ప్రసాద్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పెన్షన్లు ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయాలి

**ఎంపిడిఓకు వినతిపత్రాన్ని అందించిన టీడీపీ నేతలు**



చెన్నూరు మేజర్‌న్యూస్ : వృద్దులకు,వితంతువులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలని మండల టీడీపీ నాయకులు చెన్నూరు ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం శర్మకు వినతిపత్రాన్ని అందించారు. మంగళవారం చెన్నూరు లోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ నేతలు విలేకరులతో మాట్లాడుతూ పెన్షన్ దారులు సచివాలయం వద్దకు వచ్చి తీసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి టీడీపీ వల్లే పెన్షన్ పంపిణి ఆగిపోయిందని ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. వైసీపీ ప్రభుత్వ చేత కానితనంతోనే పెన్షన్ పంపిణి జరగలేదన్నారు. ఎన్నికల కమిషన్ వాలంటీర్స్‌ను పెన్షన్ పంపిణికి ఉపయోగించకూడదు అన్నారే తప్ప సచివాలయ ఉద్యోగులు ఇవ్వకూడదు అని చెప్పలేదాన్నారు. కాబట్టి సచివాలయాల వద్దకే పెన్షన్ తీసుకోవాలనే నిబంధనలు ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోరారు.దుష్ప్రచారం ద్వారా మళ్లీ అధికారంలోకి రావాలని జగన్ ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు కే.విజయ భాస్కర్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఐ శివారెడ్డి, గుమ్మల మల్లికార్జున్ రెడ్డి, ఆకుల ప్రసాద్ బాబు,యువ నాయకులు ఆవుల పవన్ కుమార్ రెడ్డి,షబ్బీర్ హుస్సేన్,మంజూరు అహ్మద్, చిన్నయ్య, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఈఈఈ కోర్సుతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**మిట్స్ కళాశాలలో జాతీయ స్థాయి టెక్నికల్ సింపోసియం**



కురబలకోట, మేజర్‌న్యూస్ : మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఈఈఈ విభాగం వారు మంగళవారం జాతీయ స్థాయిలో టెక్నికల్ సింపోసియంను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తమిళనాడు లోని రాణిపేట్ భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సలై మనలన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నాలజీలో ప్రస్తుతం ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ ఒక ట్రెండ్‌ను సృష్టిస్తోందన్నారు. ఈ టెక్నాలజీని మనం ఎలక్ట్రికల్ రంగానికి ఎలా ఉపయోగ పడుతుందనే విషయాన్నీ తెలుసుకొని పరిశోధనలు చేయాలనీ ఆయన అన్నారు. విద్యుత్ రంగంలో మెరుగైన ఉద్యోగాలు సంపాదించాలనుకునే వారికి ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) ఒక మంచి బ్రాంచ్ అని చెప్పవచ్చునన్నారు. భవిష్యత్తుకు భరోసాను ఇస్తున్న బ్రాంచ్‌ల్లో ఈఈఈ ఒకటి అని,విద్యుత్ ఉత్పత్తి అనేది సోలార్, విండ్, వాటర్, మొదలైన వాటిద్వారా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి జరుగుతున్నదని, వాటితోపాటు ఎలక్ట్రికల్ పరికరాల డిజైనింగ్,తయారీ,టెస్టింగ్ మొదలైనవి ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్ల ప్రధాన లక్ష్యమన్నారు.భారీ ఎత్తున ఉద్యోగావకాశాలు కల్పించే రంగాల్లో పవర్ రంగం ఒకటి అని అన్నారు.పవర్ జనరేషన్, ఎలక్ట్రానిక్స్, టెలీ కమ్యూనికేషన్, కంప్యూటర్స్ అండ్ కంట్రోల్ సిస్టమ్, బయో మెడికల్ రంగాల్లో విస్తృత అవకాశాలు లభిస్తున్నాయని,ఇవే కాకుండా పవర్ ప్లాంట్‌లు,ఎలక్ట్రికల్ సబ్‌స్టేషనల్లో పవర్ డిస్ట్రిబ్యూషన్ విభాగాల్లో సైతం కొలువులను సంపాదించవచ్చునన్నారు.ప్రాజెక్ట్ ఇంజనీర్, ఇంజనీరింగ్ స్పెషలిస్ట్, చీఫ్ ఇంజనీర్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, రిలయబిలిటీ ఇంజనీర్, డెవలప్‌మెంట్ ఇంజనీర్, సిస్టమ్ డిజైన్ ఇంజనీర్, టెస్ట్ ఇంజనీర్ సహా వివిధ అనుబంధ విభాగాల్లో ఈఈఈ విద్యార్థులను నియమించుకుంటారని, వివిధ సంస్థలలో ఇంటెర్న్‌షిప్ అవకాశాలు కూడా ఉన్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,విభాగాధిపతి డాక్టర్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నవలా దేశపు రాణి యద్దనపూడి

**ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి**



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: యద్దనపూడి సులోచనారాణి 1964లో సెక్రటరీ నవలతో రచన ప్రారంభించి 80 పైగా నవలలు రాసి నవలా దేశపు మహారాణిగా కీర్తినందుకున్నారని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. యద్దనపూడి సులోచనా రాణి 84వ జయంతి పురస్కరించుకొని మంగళవారం ఉదయం కడప రాజీవ్ కల్చరల్ క్లబ్ లో సాహిత్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మొదట సులోచన రాణి చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ 1970–80 మధ్యకాలంలో సులోచన రాణి ఎంతోమంది అభిమానుల ప్రశంసలు అందుకున్నారని, ఆమె రచనల కోసం పాఠకులు అనునిత్యం ఎదురు చూసేవారని, ఆలుమగల మధ్య ప్రేమలు, కుటుంబ కథనాలు రాయడంలో తనకు సాటి లేరని నిరూపించు కున్నారని, ఆమె తన నవలల్లో స్త్రీలు స్వతంత్రంగా ఆలోచించాలని, ఆర్థిక స్వేచ్ఛతో పాటు మానసిక స్వేచ్ఛ కూడా ఉండాలని ఆశించారని, ఆమె నవలల్లో ఉన్న నాయికలకు ఆత్మవిశ్వాసం,ఆత్మగౌరవం ఎక్కువని అన్నారు. ఆమె నవలలు చదివిన పాఠకులు ఎంతోమంది నవల రచయిత్రులుగా మారారని అన్నారు విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ ఆమె రాసిన మీనా, జీవన తరంగాలు, ప్రేమలేఖలు,బంగారు కలలు, ఆత్మగౌరవం, ఆత్మీయులు, రాధాకృష్ణ, మొగలిరేకులు, చండీప్రియ, సెక్రటరీ మొదలైనవి సినిమాలుగా రూపొందించబడ్డాయన్నారు. ఆమె రాసిన ఋతురాగాలు 1996 నుండి 1999 వరకు దూరదర్శన్ సప్తగిరి ఛానల్‌లో 450 భాగాలుగా ప్రసారమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామనపల్లె శంకరు, కే. ఓబులేసు, బాలఓబయ్య, గురివిరెడ్డి, పుల్లయ్య, గంగయ్య,శేఖర్ పాల్గొన్నారు.

## వైకాపా చేతకానితనంతోనే పెన్షన్ల పంపిణీ ఆలస్యం

**ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా విమర్శలు**

**పెన్షన్ల పంపిణీ చేపట్టాలని ఎంపీడీవో,కమిషనర్లకు వినతి**



మదనపల్లె, మేజర్‌న్యూస్ : వైకాపా చేతకానితనంతోనే పెన్షన్ల పంపిణీ ఆలస్యమవుతోందని, వెంటనే పెన్షన్లు పంపిణి చేయాలని కోరుతూ టిడిపి, జనసేన శ్రేణులు మదనపల్లి ఎంపిడిఓకు,మునిసిపల్ కమీషనర్లకు మంగళవారం వినతి పత్రాలు అందజేశారు.టిడిపి–జనసేన–బిజెపి ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలసి అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బులు లేకపోవడం వల్లనే తెలుగుదేశం పార్టీపైన తప్పుడు ప్రచారం చేస్తోందని తిప్పికొట్టారు.గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు,సచివాలయం సిబ్బంది,వీఆర్వోల ద్వారా,పట్టణంలో మున్సిపల్ సిబ్బంది ద్వారా లబ్ధిదారులకు వెంటనే పెన్షన్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వద్ద ఖజానా ఖాళీ కావడంతో పెన్షన్ల పంపిణీ చేయలేక ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీపై వైకాపా నెపం వేయడాన్ని ఆయన ఖండించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉండడం వల్లే వాలంటీర్ల ద్వారా పెన్షన్లు పంపిణీ చేయడాన్ని అడ్డుకుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరామ రామాంజునేయులు,ఎస్.ఏ.మస్తాన్,వేమయ్య,విద్యా సాగర్, నాదెళ్ల శివ,నాగూర్ వలి,షంషీర్,బ్యాంకు రమణ,బాలమాలి శేఖర్,జీవి నాయుడు, బీదం గురునాథ్ యాదవ్ (చిప్పిలి)తో పాటు నాయకులు పాల్గొన్నారు.

## వైవియూ స్నాతకోత్సవ దరఖాస్తు గడువు ఈ నెల 4 వరకు పెంపు

కడప వైవీయు, మేజర్‌న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో డిగ్రీ, పీజీ, పి.హెచ్.డి పట్టాలు పొందడానికి దరఖాస్తు స్వీకరణ గడువును మార్చి నెల 30 నుంచి ఈ నెల 4 వ తేదీ వరకు పొడిగించినట్లు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ వెల్లడించారు. ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన ఈ నెల 8 తేదీ వరకు కొనసాగుతుందన్నారు. విద్యార్థుల అభ్యర్థనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇప్పటి దాకా వివిధ డిగ్రీల పట్టాల కోసం 11,725 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు సకాలంలో దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు



పులివెందులటౌన్. మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని స్థానిక సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మంగళవారం యూకేజీ 2023-24 బ్యాచ్ పిల్లలకు గ్రాడ్యుయేషన్ సెర్మనీ ని స్కూల్ యాజమాన్యం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిస్టర్ సుస్సీ, ఫాదర్ ప్రకాష్, స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ ప్రశాంతి, ప్రిన్సిపల్ సిస్టర్ సుజాత జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు నృత్యాలతో అలరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సిస్టర్ సుస్సీ విద్యార్థులను సమాజంలో ఉత్తమ పౌరులుగా ఏ విధంగా తీర్చిదిద్దాలి అని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ప్రసంగం ద్వారా తెలియజేశారు. ప్రిన్సిపల్ సిస్టర్ సుజాత సెయింట్ ఆన్స్ స్కూల్ యొక్క గొప్పతనం తల్లిదండ్రుల సపోర్టు గురించి మాట్లాడుతూ పిల్లలు ఒక మట్టి ముద్దలాంటి వాళ్ళని వారిని గింజగా మార్చింది తల్లిదండ్రులైతే ఆ గింజను మొక్కగా చేసేది ఉపాధ్యాయులని అన్నారు. సిస్టర్ సుస్సీ, సిస్టర్ సుజాత గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ విద్యార్థులకు ఇస్తూ వారిని అభినందించారు. చివరగా యూకేజీ విద్యార్థులు నృత్య రూపంలో అందరికీ ధన్యవాదాలు అందించారు.

## ఇంటి వద్దే పింఛన్లు పంపిణీ చేయాలి

### ఎంపీడీఓకు టీడీపీ నేతల వినతి



గాలివీడు, మేజర్‌న్యూస్: వృద్ధులు, వికలాంగులు, ఇతర పెన్షన్ దారులకు ఇంటి వద్దే వెంటనే పెన్షన్లు అందించేలా చర్యలు తీసుకోవాలనీ పలువురు టిడిపి నాయకులు మంగళవారం ఎంపీడీఓ శ్రీనివాసులు ను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముంగిట వాలంటీర్లు పెన్షన్ పంపిణీ విషయాన్నీ రాజకీయంగా వాడుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. ఎన్నికల కోడ్ అమలలోకి వచ్చిన తర్వాత వైసీపీ కార్యకర్తలైన వాలంటీర్లకు బదులుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలనీ తెలుగుదేశం పార్టీ కోరితే ఈ ముఖ్యమంత్రి ప్రభుత్వం కావాలని కక్షపూరితంగా వ్యవహరిస్తూ పెన్షన్లు సచివాలయంలో కొచ్చి తీసుకోవాలని దుర్మార్గమైన ఆదేశాలు ఇచ్చిందన్నారు.వృద్ధులు, వికలాంగులు, ఇతర పెన్షన్ దారులకు ఇంటి వద్దే పెన్షన్లు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శుల సేవలను వినియోగించుకుని లబ్దిదారులకు ఇళ్ల వద్దనే యుద్ధ ప్రాతిపదికన ఫించన్లు అందించాల చర్యలు తీసుకోవాలని కోరారు.రేపు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే రూ 4 వేలు పెన్షన్ అమలు చేస్తూ ఇంటి వద్దకే వచ్చి ఇచ్చే ఏర్పాటు చేస్తామని నారా చంద్రబాబునాయుడు ఇప్పటికే హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ప్రభాకర్ నాయుడు, రెడ్డెప్ప నాయుడు, శ్రీనివాసుల రెడ్డి,శేకర్ రెడ్డి,శివ,బాబు,గోపాల్, కొసినేపల్లి వెంకటయ్య, మల్లిఖార్జున తదితర ఆయా గ్రామాల తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఆదేశాలను పాటించాలి



సిద్ధవటం, మేజర్‌న్యూస్: సిద్ధవటం మండల అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం ఆదేశాలతో మండల అభివృద్ధి కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రం సమర్పించారు. మండల పరిధిలో ఉన్న వాలంటీర్ల సెల్ ఫోన్స్ తక్షణమే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తీసుకోవాలని, అవ్వ తాతలకు గ్రామ సచివాలయ సిబ్బంది చేత నేరుగా వారింటికి వెళ్లి అందజేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ కార్యదర్శి నాగ మునిరెడ్డి మాట్లాడుతూ వృద్ధాప్య పింఛను తెలుగుదేశం పార్టీ అడ్డుకుంటుందని, వైకాపా ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ పింఛన్ అడ్డుకుంటుందని చెప్పడం దయ్యాలు వేదాలు చెప్పినట్టు ఉందని, రాష్ట్ర ఎన్నికల కమిషన్ వాలంటరీ వ్యవస్థ ద్వారా పింఛన్ మంజూరు చేయొద్దని ఆదేశాలు జారీ చేసిందని, అంతేతప్ప పింఛన్ మంజూరు చేసింది మొట్టమొదటగా తెలుగుదేశం పార్టీనేని, రాష్ట్ర వాణిజ్య కార్య నిర్వహణ కార్యదర్శి గంజి సుబ్బరాయుడు మాట్లాడుతూ దొంగ దొంగే అన్నట్లుగా ఉందని వైసిపి ప్రభుత్వం తీరు అని , అవ్వ తాతల పింఛన్ పై దుష్ట ప్రచారాలు మానుకోవాలని, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు ప్రతి ఒక్కరూ పాటించాలని మా పార్టీపై బురద చల్లడం మానుకోవాలని, మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అవ్వ తాతలకు రూ.4వేలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేత జ్యోతి సుబ్బారెడ్డి ,తెలుగుదేశం పార్టీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## రెండుకు చేరిన పుంగనూరు రోడ్డు ప్రమాద మృతులు



మదనపల్లి క్రైం, మేజర్‌న్యూస్ : పుంగనూరు సమీపంలోని ఈడీగపల్లి వద్ద సోమవారం రాత్రి ఆటో బైక్ ను ఢీకొనడంతో ఒకరు మృతిచెందగా మరొకరు మంగళవారం మదనపల్లి జిల్లా ఆస్పత్రిలో మృతి చెందాడు. దీంతో పుంగనూరు రోడ్డు ప్రమాద మృతుల సంఖ్య రెండుకు చేరిందని పుంగనూరు ఎస్సై తెలిపారు. వివరాలు.. మదనపల్లి మండలం, వలసపల్లె పంచాయతీ, అరవవాండ్లపల్లి కు చెందిన లక్ష్మీనరసింహులు, సోమల మండలం పెద్ద ఉప్పరపల్లి కు చెందిన రమణ, అరవాండ్లపల్లి కు చెందిన భాస్కర్ ముగ్గురు సోమవారం పుంగనూరు వద్దకు చింతకాయల కోయడానికి కూలికి వెళ్లారు.. రాత్రి ఇంటికి బైకులో వస్తుండగా ఈడిగపల్లి వద్ద ఆటో బైకును ఢీకొని లక్ష్మీనరసింహులు అక్కడి కక్కడే మృతి చెందాడు ఘటనలో ఇనుప రాడ్లు కడుపులోకి వెళ్లడంతో దుర్మరణం చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డ విషయం పాఠకులకు తెలిసిందే. రమణ భాస్కర్ మదనపల్లికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఒకరి తర్వాత మరొకరు చనిపోయారు భాస్కర్ ప్రాణాపాయం నుంచి బయటపడి కోలు కుంటున్నాడు



## అమరవీరులు నిత్య స్మరణీయులు



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: అమర వీరుల త్యాగాలు నిత్య స్మరణీయం అని యోగివేమన విద్యాలయం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ రఘునాథ రెడ్డి అన్నారు. భారత ప్రభుత్వంమినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, వై వి యుజాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ ఎన్ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని ఎంసీఏ విభాగంలో 'షహీదీ దివాస్' ను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్ రఘునాథరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అమర వీరుల త్యాగాలను నిత్యం స్మరించుకోవాలన్నారు. వారి దీక్ష దక్షతల వల్లనే మనమంతా స్వేచ్ఛగాజీవించగలుగుతున్నామన్నారు. దేశ సైనికులను గుర్తు చేసుకొని వారికి నివాళులు అర్పించారు. ఎకనామిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ అనిత ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించి సూచనలు ఇచ్చారు. విద్యార్థుల చేత డాక్టర్ ఎన్ వెంకట్రామిరెడ్డి దేశానికి నా తొలి ఓటు అంటూ యువతతో ప్రతిజ్ఞ చేయించారు. 250 మంది వలంటిర్లు శ్రమదానం చేసి పిచ్చి మొక్కలను, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఓటు హక్కు పై అవగాహనపై ర్యాలీ చేశారు. ఈ కార్యక్రములో విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ కే శ్రీనివాసరావు, డాక్టర్ ఎస్ పి వెంకటరమణ, ప్రొఫెసర్ ఎం అనిత, డాక్టర్ కే లలిత, డాక్టర్ సునీత, డాక్టర్ రెడ్డయ్య, డాక్టర్ గంగయ్య, కంప్యూటర్ సైన్స్ జువాలజీ ఎకనామిక్స్ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు

## పెన్షన్ల పంపిణీ పై వైసిపి అసత్య ప్రచారాలు

### మాజీ జెడ్పిటిసి సభ్యులు మహేశ్వర రెడ్డి



రాజుపాళెం, మేజర్‌న్యూస్: పెన్షన్ల పంపిణీని తెలుగుదేశం పార్టీ ఆపిం దని అసత్య ప్రచారాలు చేయడం తగదని వెంటనే ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ జెడ్పిటిసి సభ్యుడు తోట మహేశ్వర్ రెడ్డి డిమాం డ్ చేశారు. గ్రామ సచివాలయం సిబ్బంది ద్వారా వెంటనే ఇంటింటికి వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలని మంగళవారం ఎంపీడీవో వెంకటరెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందువల్ల వాలంటీర్ల బదులు గా గ్రామ సచివాలయ కార్యదర్శిలతో పెన్షన్లను పంపిణీ చేయాలని కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది అన్నారు.అయితే చంద్రబాబు నాయుడు పెన్షన్లను ఆపించారని వైకాపా నాయకులు ఆరోపించడం సరైనది కాదన్నారు.ఓట్ల కోసం వైకాపా పార్టీ వారు తెలుగుదేశం పార్టీపై తప్పుడు ప్రచారం చేయడం మనుకోవాలన్నారు ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల టిడిపి అధ్యక్షులు ధనిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ బూతురు వెంకటకృష్ణారెడ్డి, కానాల శ్రీకాంత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ గ్రావెల్ పై ఉక్కు పాదం

### తనిఖీలు చేపట్టిన మైన్స్, విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ కళ్యాణి



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : సిద్ధవటం మండలం పెద్దపల్లి రెవెన్యూ బొగ్గుడి వారి పల్లి గ్రామ సచివాలయ పరిధిలో కడప చెన్నై జాతీయ రహదారి సర్వే నెంబర్ 878, నందు1 ఎకరా,30 సెంట్లు విస్తీర్ణం స్థలంలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ లేఔట్లు, అక్రమ గ్రావెల్స్ జోరుగా సాగుతుంది. మంగళవారం గ్రావెల్ వాహనాన్ని విజిలెన్స్ అధికారి కళ్యాణి సీజ్ చేశామని తెలియజేశారు మండల పరిధిలో అక్రమ గ్రావిన్ అక్రమ ఇసుక మాఫియా, అక్రమ కట్టడాలు రోజు రోజుకు మితిమీరి పోతున్నాయని, అడ్డు అదుపు లేకుండా పోతుందని మండల వాసుల్లో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వీఆర్వో రేణుక మాట్లాడుతూ గ్రావెల్ తరలింపుకు ఎటువంటి అనుమతులు లేవని, మా పై అధికారుల ఆదేశాల ప్రకారము ఆ ప్రాంతాన్ని సందర్శించామని ,ఆ ప్రాంతంలో కట్టడాలు కట్టేవారు పర్మిషన్ తీసుకోవాలని అప్పటివరకు ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని తెలియజేశారు.

# ఎన్డీయే కూటమిని ఆదరించండి

### ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న - పుట్టా, భూపేష్



మైదుకూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రచారంలో ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా, కడప పార్లమెంట్ అభ్యర్థి భూపేష్‌రెడ్డిలు మైదుకూరు నియోజకవర్గంలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా చాపాడు మండలం నాగులపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మా ప్రభుత్వం అమలు చేసే పథకాల గురించి వివరించారు. ఓటర్లను తమ ఓటు హక్కును తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని ప్రార్థించడం జరిగింది. అధికారంలోకి వచ్చిన వెంటనే మా ప్రభుత్వం చేయబోయే పథకాలు దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం..ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం. ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు. తల్లికి వందనం పథకం క్రింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంత మందికి ఏడాదికి రూ.15,000వారి ఖాతాల్లో జమ చేస్తారు. యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు 3000 రూపాయలు అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం.బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు చేస్తామన్నారు. పాత పెన్షన్ అర్హులందరికీ నెలకు రూ.4000 పెంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మాకు ఒక అవకాశం ఇవ్వండి మీ గ్రామం మరియు మీ నియోజకవర్గంలోని అభివృద్ధి కార్యక్రమం ఏ విధంగా ఉంటాయో చేసి చూపిస్తానని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లపోలు సుధాకర్ రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌చ్ఛార్జ్ పందిటి మల్హోత్ర , బీజెపి నియోజకవర్గ ఇన్‌చ్ఛార్జ్ మాచనూరు సుబ్బరాయుడు ప్రభాకర్ రెడ్డి, నారాయణరెడ్డి,నరసింహారెడ్డి, ద్వారసాల గురివిరెడ్డి, రజనీకాంత్, నాయబ్ రసూల్, వైవి సుబ్బారెడ్డి, మునిశేఖర్ రెడ్డి, రామాంజనేయులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జమ్మలమడుగులో ఇసుక అక్రమ రవాణా



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: ఎన్నికల కోడ్ అమ లులో ఉంది.రోజుల వ్యవధిలో ఎన్నికలు జరగబోతు న్నాయి. అయినా అధికారపాక్షి పార్టీ అక్రమ ఇసుక అక్ర మ రవాణా ఏదేచ్ఛగా చేస్తున్నారు. ఒక ట్రాక్టర్ ఇసుక ఎని మిది నుంచి పదివేల రూపాయలు పలుకుతుంది. పెద్ద ముడియం మీదుగా ఆళ్లగడ్డ సిరివెళ్లలకు ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది అదేవిధంగా ఉయ్యాలవాడ మీదుగా కర్నూలు జిల్లాలో జమ్మలమడుగు తీసుకురా వాన అక్ర మంగా జరుగుతుంది ఒక పెద్దముడియం పోలీస్ స్టేషన్ పరిధిలో నుంచి ప్రతిరోజు రాత్రిపూట 50 ట్రాక్టర్ల వరకు వెళతాయి అని విశ్వసినీ సమాచారం అక్కడ పోలీసులు పెద్దమడిం మండల పోలీసులు ఒక్కోటి ట్రాక్టర్‌కు రూ.200 చొప్పున వసూలు చేసుకుంటున్నారు. అక్రమ రవాణాకు సహకరిస్తున్నారు అంటే ప్రతిరోజు రూ.10 వేలు సదర్ పోలీస్ స్టేషన్‌కు ముట్టజెబుతున్నారు. ఎన్నికల కూడా అమలులో ఉన్న అధికారులు అంటే అధికారపక్ష నాయకులకు ఎటువంటి భయం లేదు ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ నిత్తేజంగా ఉండిపోయింది. ప్రతిరోజు ఇసుక అక్రమంగా జరుగుతున్న అందుకు పోలీసుల సహకరిస్తున్నట్లు సమాచారం. ఇది సదరు అక్రమ రవాణాదార్లు దారులే చర్చించుకుంటున్నారు ఇటీవల ఇసుక అక్రమ రవాణా విషయమై ఇరువురు ట్రాక్టర్ యజమానుల మధ్యన ఘర్షణ జలగంతో జమ్మలమడుగు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది ఇంత బహిరంగంగా జరుగుతున్న పోలీసులు మాత్రం తమ నోటీసు రాలేదు అంటున్నారు గత ఐదు సంవత్సరాలుగా పిన్నమ్మ గర్భాన్ని తొలిచి మరి ఇసుక అక్రమ రవాణా చేశారు వందల కోట్లు నుంచి 1000 కోట్లకు పైగా అక్రమ రవాణా ద్వారా ఇసుకనుంచి డబ్బులు పిండుకున్నారు అయినా ఎన్నికల సమయంలో కూడా ఇదేచగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుండడం అది తమకు ఏమాత్రం తెలియదండి ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ అధికారులు అంటున్నాడు స్థానికంగా ఎవరైనా ఇల్లు కట్టుకుందామంటే దొరకనియన్నా కర్నూలు జిల్లాలో మాత్రం ట్రాక్టర్ల కొద్దీ ప్రధాన అవుతుంది దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## పింఛన్‌లను వెంటనే పంపిణీ చేయాలి



వీరబల్లి, మేజర్‌న్యూస్ : వైసిపి ప్రభుత్వం ఆడుతున్న నాటకాలకు స్వస్తి పలికి వెంటనే వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పింఛన్‌లు వెంటనే పంపిణీ చేయాలంటూ మండల టిడిపి అధ్యక్షులు ఏం బానుగోపాల్ రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలుగుదేశం నాయకులతో కలిసి ఎంపీడీవో రామచంద్రారెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం తెలుగుదేశం నాయకులు విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ వాలంటీర్లను విధులకు దూరంగా ఉంచడం వల్ల సచివాలయ సిబ్బంది ద్వారా వృద్ధులకు అందరికీ పింఛలను నేరుగా వారి ఇళ్ల వద్దకే పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. వికలాంగులకు, రోగులకు ఇళ్ల వద్దకు పంపిణీ చేసి వృద్ధులకు సచివాలయాల వద్ద పంపిణీ చేస్తామని వైసీపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం మంచిది కాదన్నారు. అందరికీ ఇళ్ల వద్దకే పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పింఛన్లు వెంటనే ఒకటి, రెండు రోజుల్లో ప్రతి ఒక్క లబ్ధిదారులకు అందేలా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల సీనియర్ నాయకులు సురేంద్రారెడ్డి, నాగసుబ్బయ్య నాయుడు, శ్రీధర్ రెడ్డి, జైచంద్రారెడ్డి, నేతి రమేష్ బాబు, ఆంజనేయ రెడ్డి, పవన్ కళ్యాణ్ ,వినయ్, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యశాలను తనిఖీ చేసిన ప్రాంతీయ ఉప సంచాలకులు



చెన్నూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని చెన్నూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉన్న ఆయుర్వేద వైద్యశాలను ప్రాంతీయ ఉప సంచాలకులు డా.శేఖర్ రాహు తనిఖీ చేశారు. మంగళవారం ఆయన ఆయుష్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుర్వేద డాక్టర్ టి.రవికుమార్ ఆధ్వర్యంలో ఆసుపత్రికి వచ్చిన రోగులకు అందిస్తున్న సేవలు,రోగులకు ఇస్తున్న మందుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రికి రోజుకు 30 మంది రోగులు వస్తున్నారని వచ్చిన రోగులను పరీక్షించి వారికి అవసరమైన మందులు ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయుర్వేద సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న ఇంటింటి ప్రచారం



కాశినాయన, మేజర్‌న్యూస్ : బద్వేలు నియోజకవర్గ కాశీనాయన మండలం వరికుంట్ల గ్రామ పంచాయతీలో ఇంటింటి ప్రచారంలో భాగంగా కాశినాయన మండలంలోని వరి కుంట్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ, బిజెపి, జనసేన పార్టీలు ప్రవేశపెట్టిన మినీ మ్యానిఫెస్టోను అందులో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలంతా కమలం గుర్తుకు ఓటేసి బద్వేలు నియోజకవర్గ ఉమ్మడి బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నన్ను గెలిపించమని కోరిన బొజ్జా రోశన్న కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి తాలూకా అధ్యక్షులు ఉట్టి శ్రీనివాసులు, కాశినాయన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నాయకులు రాజారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మురుకుటి గురివి రెడ్డి, బిజెపి కాశి నాయన మండల అధ్యక్షులు బసిరెడ్డి నారాయణరెడ్డి, తిప్పలూరి రామసుబ్బారెడ్డి, తెలుగు యువత మండలాధ్యక్షులు పంగా రవీంద్ర రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, బసిరెడ్డి రవీందర్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు బసిరెడ్డి మనోహర్ రెడ్డి, కిషన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రాజగోపాల్ రెడ్డి,శ్రీశైలం మాజీ బోర్డు మెంబర్ సీతా వెంకటసుబ్బయ్య, కొండా నరసింహారెడ్డి,నారాయణరెడ్డి,దీన్నేపు కృష్ణారెడ్డి,జయరాం రెడ్డి, కిట్టయ్య యాదవ్,నరసింహారెడ్డి, భాస్కర్ రెడ్డి, అందరి, అభిలాష, తదితరులు పాల్గొన్నారు.

# యువత బాగుండాలంటే టిడిపి రావాలి

### - టిడిపి ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి - కడప స్టీల్ ప్లాంట్ సాధనకై కృషి చేద్దాం

### - వేంపల్లె, వేముల మండలాల కార్యకర్తలతో సమావేశం



వేంపల్లె, మేజర్‌న్యూస్: యువత బాగుండాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ఆ పార్టీ కడప ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బారామిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎస్ఎన్ఆర్ కళ్యాణ మండపంలో వేంపల్లె, వేముల మండలాల కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సాధించాలన్న, ప్రగతి పథంలో నడవాలన్న టిడిపి అధినేత, మాజీ సిఎం చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. గడిచిన ఐదేళ్ల వైకాపా పాలనలో అన్ని అరాచక పాలనే కొనసాగిందన్నారు. ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న జగన్‌ను గద్దె దింపేందుకు సమయం ఆసన్నమైందన్నారు. గత 35 ఏళ్ల నుండి ఒకే కుటుంబానికి ప్రజలు ఆశీర్వదించిన ఏమీ అభివృద్ధి చేయలేదన్నారు. యువకునిగా తను కొత్తగా రాజకీయాల్లోకి వచ్చానని, ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తానన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పులివెందుల అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, కడప ఎంపీగా తను పోటీ చేస్తున్నానని.. ప్రతి ఒక్కరూ ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## కేంద్ర బలగాలతో కవాతు

ముద్దనూరు మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో స్వేచ్ఛాయుత ఓటింగ్‌ను కాంక్షిస్తూ ముద్దనూరు టౌన్, మండలంలోని ఉప్పలూరు, ఆర్టిపల్లె, యమవరం, చింతకుంట, వెర్నుచర్ల గ్రామాల్లో సాయుధ బలగాలు కవాతు నిర్వహించాయి. ఎస్.ఐ. మైనుద్దీన్ పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం కేంద్ర సాయుధ బలగాలు కవాతు నిర్వహించాయి. మండల ప్రజలకు ఎన్నికల నేపథ్యంలో స్వేచ్ఛాయుత ఓటింగ్‌పై భరోసా కేంద్ర సాయుధ బలగాలతో ర్యాలీ నిర్వహించినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ఎస్.ఐ. మైనుదిన్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా చూడటమే కవాతు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. శాంతిభద్రతలను పరిరక్షించడానికి, ఓటు హక్కును స్వేచ్ఛగావినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే ధ్యేయమని వారు పేర్కొన్నారు.

## నమాజ్ కొరకు..కమిషనర్ ని కలిసిన మైనార్టీ నేతలు



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక ముస్లింలకు అతి పవిత్రమైన మాసం రంజాన్ మాసం, రానున్న రంజాన్ పండుగ పురస్కరించుకొని కొర్రపాడు రోడ్డులో గల ఈద్గా మైదానంలో నమాజ్ కొరకు, వజు కొరకు నీటి వసతి, తాగునీటి వసతి, చలువ పంది,ర్లు కూలర్లు, మైక్ సెట్టింగ్ అలాగే మైదానాన్ని శుభ్రపరిచి పలు సౌకర్యాలు కల్పించ వలసినదిగా వినతి పత్రం మునిసిపల్ కమిషర్ రఘునాథ్ రెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ కాజా ,కౌన్సిలర్లు కమల్ బాషా, జిలాని, ఇన్చార్జులు నూరి, నీలాపురం చాంద్ బాషా, కో ఆప్షన్ మెంబర్ పాలగిరి ఖాజా, మరియు ఇతర మైనార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే పెన్షన్ అందేలా చర్యలు తీసుకోండి
### టీడీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి రెడ్డి



బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ : పెన్షన్ లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను టీడీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి రెడ్డి కోరారు. వృద్ధులు, వికలాంగులు, వితంతు తదితర పెన్షన్ దారులకు గ్రామ సచివాలయ అధికారులు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అంది వ్వాలని ఎంపీడీవో కార్యాలయంలో ఏవో థామస్ రాజాకు టీడీపీ నాయ కులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బి. కొత్తకోట క్లస్టర్ ఇంచార్జ్ కనకంటి ప్రసాద్, టౌన్ అధ్యక్షుడు బంగారు వెంకటరమణ, ఆలేటిపల్లి శ్రీనాథ్, వెంకటనారాయణ, బీరంగి శీనప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ డే



చిట్వేలి మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలోని 108 సిబ్బంది ఘనంగా మెడికల్ ఎమర్జెన్సీ టెక్నీషియన్ డే ను జరుపుకోవడం జరిగింది 108 సిబ్బంది మాట్లాడుతూ ఆపదలో ఆదుకోవడమే తమ లక్ష్యంగా పనిచేస్తామని సమాజంలో ఎక్కడ ఏ చిన్న ప్రమాదం జరిగినా ప్రజలకు గుర్తొచ్చేది 108 సిబ్బందిని రోగులకు మానవతా దృక్పథంతో సహాయం చేయడం తమకు ఉద్యోగ బాధ్యతలలో భాగంగా పనిచేస్తున్నామని మదర్ తెరిసా తమకు ఆదర్శమని ఆమె చేసిన సేవ ముందు మేము చేసే చాలా చిన్న భాగంగా ఉంటుందని వారు తెలియజేశారు ఎవరికైనా ప్రమాదం జరిగినప్పుడు ఏదైనా ఒక రోగి సీరియస్ పరిస్థితిలో ఉన్నప్పుడు ఫస్ట్ ఎయిడ్ ప్రధమ చికిత్స ఎంత ముఖ్యమో తమకు తెలుసని అందువల్ల ఓర్పుతో సహనముతో ప్రేమతో దయతో వచ్చిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి సేవ చేస్తామని ఇది తమ ధర్మమని వారు తెలియజేశారు

## ముస్లిం పిల్లలకు రంజాన్ కానుక



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :గియాసుద్దీన్ బాబు ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆరుగురు ముస్లిం పిల్లలకు రంజాన్ కానుక అందించారు. మంగళవారం యర్రగుంట్ల పట్టణంలోని రెండో వార్డులో ఉన్న ప్రాథమిక పాఠశాల చదువుతున్న ముస్లిం పిల్లలకు రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ కానుక అందజేశారు. ఈ రంజాన్ ఒక్కొక్కరికి ఇచ్చిన కానుక విలువ దాదాపు 1500 రూపాయలు విలువ చేస్తుందని, ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి జివిఎల్ శివప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మస్తాన్ నాగమణి రవికుమార్ నిర్మల పాల్గొన్నారు.

## ఇంటి వద్దనే పెన్షన్లు పంపిణీ చేయాలి



రామాపురం మేజర్ న్యూస్:ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో నేరుగా నగదు పంపిణీ చేసే కార్యక్రమాలను నుండి వాలంటరీ వ్యవస్థను తప్పిస్తూ ఎన్నికల కమిషన్ అదేశాలు జారీ చేసిందని. వీరికి ప్రభుత్వం అందించిన సెల్ఫోన్. సిమ్ కార్డులు. తక్షణమే ప్రభుత్వ అధికారులు స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారని ఈ నేపథ్యంలో పింఛన్లు సచివాలయ సిబ్బంది ద్వారా ఇండ్ల వద్దనే పంపిణీ చేయాలని మంగళవారం ఎంపీడీవో ప్రభాకర్ కు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గాజుల ఖాదర్ భాష రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు గడికోట భాస్కర్ రెడ్డి లు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉన్న సచివాలయ సిబ్బంది. గ్రామ కార్యదర్శుల సేవలను వినియోగించుకోవాలని లబ్ధిదారులకు ఇండ్ల వద్దనే పింఛన్లు పంపిణీ అందించాలని వారు వినతిపత్రంలో కోరారు.

## నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డిని కలిసిన భువనేశ్వరి సత్య



మదనపల్లె, మేజర్‌న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట పార్లమెంట్ బిజెపి-జనసేన-టిడిపిల ఉమ్మడి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డిని అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణానికి చెందిన చేనేత విభాగం రీజినల్ కో-ఆర్డినేటర్ భువనేశ్వరి సత్య మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భువనేశ్వరి సత్య మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ఓ రాజకీయ మేధావి అని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. గతంలో తాను వైఎస్సార్సీపీలో పనిచేయడం జరిగిందని, త్వరలో కిరణ్ కుమార్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరుతానని వెల్ల డించారు. కిరణ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడం ఆస్వాదిస్తానని, రాజంపేట పార్లమెంట్ ఎంపీగా ఆయన విజయానికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఆయనతోపాటు శ్రీకాంత్,జింకా ఆనంద్ కుమార్, జయకుమార్, నూలు రెడ్డి శేఖర్, డి.నాగరాజు, జగదీష్ తదితరులు కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.

## అవ్వ తాతల పింఛను అడ్డుకోవడం దుర్మార్గపు చర్య
### వైయస్సార్ పార్టీ యువనేత భరత్ రెడ్డి

సిద్ధవటం, మేజర్‌న్యూస్ : సిద్ధవటం మండలం మాధవరం మేజర్ గ్రామపంచాయతీ పలు పురవీధుల్లో వైయస్సార్ పార్టీ అభ్యర్థి అమర్నాథ్ రెడ్డిని గెలిపించాలని,గడప గడప తిరుగుతూ వైయస్సార్ పార్టీ అమలు చేసిన సం క్షేమ పథకాలపై తెలియజేస్తూ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ ఇంచార్జ్ మేడ మధుసూదన్ రెడ్డి, వైయ స్సార్ పార్టీ జిల్లా మహిళా సెక్రటరీ శ్రీవాణి, జడ్పిటిసి సభ్యుడు శ్రీకాంత్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు నారపు రెడ్డి శ్రీనివాసులు, స్థానిక సర్పంచ్ జానకి రామయ్య, ఎంపీటీసీ సభ్యుడు శివయ్య, వైయస్సార్ పార్టీ యూత్ కన్వీనర్ వావిళ్ళ శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు నీలకంఠ రెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ నూర్, జామకాయలు సుబ్బారెడ్డి ,వైసిపి సీనియర్ నేత శోభన్ రెడ్డి, మండల వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువనేత భరత్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో వైయస్సార్ పార్టీ విజయం కోసం ప్రజలు విశేష స్పందన చూపుతున్నారని ,సంక్షేమ పథ కాలు ప్రతి ఒక్కరికి అందాలంటే వైయస్సార్ పార్టీకే సాధ్యమని, అవ్వ తాతల కు అందించే పింఛను తెలుగుదేశం పార్టీ కుట్ర రాజకీయాలతో అడ్డుకోవడం తగదని ఆయన అన్నారు .సర్పంచ్ జానకి రామయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రతి కుటుంబానికి ఆదుకున్నారని, సంక్షేమ పథకాలు అందాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి సాధ్యమని ఆయన అన్నారు.

## ఇంటి వద్దనే పెన్షన్లు పంపిణీ చేయాలి



అట్లూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఇప్పటికే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున ఎన్నికల కమిషన్ గ్రామ వార్డు వాలంటీర్లను ఎన్నికలకు, ప్రభుత్వ కార్య క్రమాల్లో పాల్గొనకుండా దూరంగా ఉండాలని ఆదేశించింది అందు వల్ల వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు ఇస్తున్నటువంటి పెన్షన్ ను గ్రామ సచివాలయాల వద్దకే పెన్షన్ దారులు వెళ్లి తీసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం అమానవీయమని, పెన్షన్ దారులు చాలా మంది నడవలేని పరిస్థితి లలో ఇంటి వద్దనే మంచాలలో ఉన్నారని పెన్షన్ దారులు ఇబ్బంది పడకుండా చూడాలని, సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దనే పెన్షన్ ను పంపిణీ చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని మంగళవారం అట్లూరు టిడిపి మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో అట్లూరు ఎంపీడీవో అమానుల్లా ను ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేసారు ఈ కార్యక్రమంలో అట్లూరు మండల నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్య , మాజీ టిడిపి అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, జయక్రిష్ణారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఋషికేశవ, అల్లం వెంకటసుబ్బయ్య, సంజీవ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు పెన్షన్ అందజేయండి



ములకలచెరువు, మేజర్‌న్యూస్:తంబళ్లపల్లె ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు మండలాధ్యక్షుడు పాలగిరి సిద్ధ ఆధ్వర్యంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వృద్ధులు, వికలాంగులు ఇతర పెన్షన్ లబ్ధిదారులకు ఇంటి వద్ద పెన్షన్లు అందించేలా చర్య తీసుకోవాలి వాలంటీర్లకు బదులుగా ప్రత్నమాయ ఏర్పాట్లు చేయాలని మండల పరిషత్ అధికారికి వినతి పత్రం అందజేశారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో నేరుగా నగదు పంపిణీ చేసే కార్యక్రమాల నుండి వాలంటీర్ వ్యవస్థను తప్పిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. వారికి ప్రభుత్వం అందించిన సెల్ఫోన్లో సిమ్ కార్డులు తక్షణమే స్వాధీనం చేసుకోవాలని ఆదేశించింది ఈ నేపథ్యంలో పెన్షన్లను సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేయనున్నట్లు ఆదేశాలు ఇచ్చారు ఆ పెన్షన్లను సచివాలయ సిబ్బంది ద్వారా ఇళ్ల వద్దనే పంపిణీ చేయాలి రాష్ట్రంలో ఉన్న సచివాలయ సిబ్బంది గ్రామ కార్యదర్శులు సేవలను వినియోగించుకుని లబ్ధిదారులకు ఇళ్ల వద్దనే అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి రాక
### - ఏర్పాట్లు పరిశీలించిన టిడిపి,బీజెపి,జనసేన నాయకులు



మదనపల్లె, మేజర్‌న్యూస్: రాజంపేట పార్లమెంట్ ఉమ్మడి పార్టీల అభ్యర్థి,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి బుధవారం మదనపల్లికి రానున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం మదనపల్లి నియోజకవర్గం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలసి మదనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా సమావేశం ఏర్పాట్లను పరిశిలించారు. ఆర్యవైశ్య కళ్యాణ మండ పాన్ని సభాస్థలంగా పరిశీలించారు.ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లా డుతూ ఉదయం 11 గంటలకు కిరణ్ కుమార్ రెడ్డి మదనపల్లికి చేరు కొంటారని తెలిపారు. అనంతరం టిడిపి,జనసేన,బిజెపి నాయకులను కలుసు కోవడంతో పాటు మండలాలు వారీగా సమీక్షా సమావేశాలు నిర్వ హించడం జరుగు తుందని పేర్కొన్నారు. అలాగే ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై కార్యా చరణ రూపొందించుకోవడం జరుగు తుందన్నారు. మదనపల్లి నియో జకవర్గం అభివృద్ధి కోసం అందరం కలసి పనిచేస్తామని పిలుపు నిచ్చారు .కిరణ్ కుమార్ రెడ్డి రాష్ట్ర మరియు స్థానిక నియోజక వర్గాల అభి వృద్ధికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి యల్లంపల్లి ప్రశాంత్, శ్రీరామ రామాంజనేయులు, బాలు స్వామి, నాదెళ్ల విద్యాసాగర్, నాగూర్ వలి, వైశ్యా బ్యాంకు రమణ, పూల మురళితో పాటు పలువురు పాల్గొన్నారు.